



సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

గుంటూరు
పల్నాడు

గురువారం 29 జనవరి 2026 - పేజీలు 8


# మేమంతే.. అంటున్న మైనింగ్ మాఫియా



- ముడుపులు ఇస్తాం అక్రమ మైనింగ్ చేస్తాం
- నిబంధనలు మైనింగ్ మాఫియాకు వర్తించవ్
- తుతూ మంత్రంగా అధికారుల తనిఖీలు
- మామూళ్ల మత్తులో అధికారులు
- కాలుష్యం కోరల్లో కార్మికులు
- కార్మికులకు రక్షణ ఎక్కడ..?

గుంటూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్: మారూటే సపరేటు మాకడ్డొస్తే ఇక వేటా... వేటే అంటూ అక్రమ మైనింగ్ దందా చేస్తున్న మాఫియా ముఠాలు పెచ్చరిల్లిపోతున్నాయి. మూడు పువ్వులు ఆరుకాలన్న చందంగా మైనింగ్ మాఫియా ముఠా కోట్ల రూపాయలును అక్రమంగా దండుకుంటుకుంటోంది. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అక్రమ మైనింగ్ చేస్తున్న మైనింగ్ మాఫియా ముఠాలపై చట్టపరమైన చర్యలు శూన్యం.


ఇంత జరుగుతున్నా మైనింగ్, రెవెన్యూ, పారెస్ట్, పోలీస్ అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం. అధికారుల అండదండలు మైనింగ్ మాఫియాకి పూర్తి స్థాయిలో ఉన్నాయనేది విశ్వసనీయ సమాచారం. అందుకు కారణం మైనింగ్ అధికారులు మాఫియా ముఠాలు కుమ్మక్కయ్యే దోచుకుంటున్నారనేది బహిరంగ రహస్యం. ఎలాంటి అనుమతులు లేకుండా నడుపుతున్న క్వారీలపై అధికారులు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు అంటూ స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**"నిబంధనలు".. మాఫియా ముఠాకి వర్తించవ్...**

జిల్లాలోని మేడికొండూరు మండలం పేరేచర్ల కొండల్లో అక్రమ మైనింగ్ యథేచ్ఛగా కొనసాగుతుంది. మాఫియా ముఠా తమ ఇష్టారాజ్యంగా తవ్వకాలు జరుపుతోంది. నిత్యం వందల టిప్పర్లతో రాతి నిక్షేపాలను తరలించేస్తున్నారు.

మిగతా 02

## సాయంత్రం 7 గం.లకే మూతబడ్డ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం




**వినుకొండ మేజర్ న్యూస్:** వినుకొండ నియోజకవర్గంలోని బొల్లాపల్లి మండలం వెల్లటూరు గ్రామంలో పేదలకు మెరుగైన వైద్యం అందించాలని కూటమి ప్రభుత్వ యొక్క ఆశయాలను వెల్లటూరు వైద్య

4 లో

## రాష్ట్రం గర్వించేలా కొండవీడు ఉత్సవాలు

- శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు - ఏర్పాట్లు, కార్యక్రమాల నిర్వహణపై అధికారులకు దిశానిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ శ్రీమతి కృతికా శుక్లా




**యడ్లపాడు, మేజర్ న్యూస్:** కొండవీడు ఉత్సవాలకు ఉన్న చారిత్రక ప్రాధాన్యత, విశిష్టత, వైభవాలను గత ప్రభుత్వం విస్మరించిందని, గతంలో చంద్రబాబునాయుడి ముఖ్యమంత్రిత్వంలో ఘనంగా ఉత్సవాలు జరిగాయని, మరలా ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో ఇకపై ప్రతి ఏటా ఉత్సవాల నిర్వహించబోతున్నామని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. కొండవీడు ఉత్సవాల నిర్వహణపై వివిధ శాఖల ఉన్నతాధికారులతో మాజీమంత్రి ప్రత్తిపాటి, పల్నాడు జిల్లా కలెక్టర్ శ్రీమతి కృతికా శుక్లా సంయుక్తంగా బుధవారం చారిత్రక ప్రదేశంలోనే సమీక్ష

4 లో

## సమస్యలు పరిష్కరించండి మహాప్రభో..!



**తెనాలి, మేజర్ న్యూస్:** సమస్యలను పరిష్కరించాలంటూ పలువురు కౌన్సిలర్‌లు విన్నవించారు. వీలైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని మున్సిపల్ కమిషనర్ జేఆర్ అప్పలనాయుడు హామీ ఇవ్వటంతో అందరు శాంతించారు. మున్సిపల్ కౌన్సిల్ సాధారణ, బడ్జెట్ సమావేశాన్ని బుధవారం కౌన్సిల్ హాల్‌లో నిర్వహించారు. సమావేశానికి చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక రమేష్ అధ్యక్షత వహించారు. సమావేశంలో కౌన్సిలర్



**రూ. 94 కోట్ల బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోదం**

తాడిబోయిన రామయ్య పినపాడుకు చెందిన పెరుగు అమర్‌బాబు రోడ్డుప్రమాదంలో మృతిచెంది అవయవ దానం చేయటం వల్ల పలువురికి ఆదర్శంగా నిలచారని తెలిపారు. అవయవదానాన్ని అందరు ప్రోత్సాహించాలని కోరారు. అనంతరం యువకుని మృతికి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు.

**సమస్యలను పరిష్కరించండి..**

కోగంటి శివయ్య స్కూల్‌లో టాయిలెట్స్‌లేక విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారని, వాటి పనులకు టెండర్లు పిలిచిన ఇంతవరకు కాంట్రాక్టర్ పనుల

02 పేజీలో

# మేమంతే... అంటున్న మైనింగ్ మాఫియా



నిర్ణీతలోతుకు మించి తవ్వకాలు జరపకూడదని చట్టపరమైన నిబంధనలు ఉన్నప్పటికీ 100 అడుగుల లోతుకి తవ్వేస్తున్నారు. గతంలో జరిగిన ఫిరంగిపురం క్వారీ ప్రమాదం తర్వాత నిబంధనలను కట్టిన తరం చేశామని అధికారులు చెబుతున్నారు. కానీ అలాంటివి కనిపించడం లేదు. కఠిన తరం చేసిన నిబంధనలు అధికారులు అమలు చేసి ఉంటే అక్రమ మైనింగ్ కి తెరపడేది. సమీప గ్రామాలైన చినపలకలూరు, పేరేచర్ల ప్రజలు అనారోగ్యం పాలవుతున్న అధికారులు పట్టించుకోరు. గతంలో ఈ ప్రాంతాల్లో విజిలెన్స్ అధికారులు అక్రమ మైనింగ్ పై తనిఖీలు నిర్వహించి సుమారు రూ.25 కోట్ల రూపాయలను జరిమానాగా విధించారు. అయినా ఏ ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా మైనింగ్ మాఫియాలు క్వారీయింగ్ జరుపుతున్నారు. మాఫియా ముఠాల నుంచి జరిమానా వసూలు చేడంలో అధికారులు విఫలమయ్యారా లేక జరిమానా చెల్లించ కుండా ఉండేందుకు సంబంధిత అదధికారులకు మాఫియా ముఠానుంచి ముడుపులు అందాయా అనే సందేహం కలుగుతోంది. మొత్తానికి తెగబడి అక్రమ మైనింగ్ చేస్తున్న మాఫియా ముఠాకి చట్టపరమైన నిబంధనలు ఏవి వర్తించవని తెలుస్తుంది.

### బాబోయ్ పేరేచర్ల....

ఒకప్పుడు క్వారీ పరిశ్రమ కారణంగా ఈ ప్రాంతానికి గుర్తింపు వచ్చిందని ఆనందం వ్యక్తం చేసిన పేరేచర్ల ప్రజలు ఇప్పుడు బాబోయ్ అంటున్నారు . క్వారీంగు సమయంలో సమయంలో పేలుళ్ల దాటికి అక్కడి ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు, ఎన్ని సార్లు పిర్యాదు చేసినా అధికారులు మాత్రం నిమ్మకు నిమ్మకు నీరెత్తినట్లు, వ్యాహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎప్పుడు ఏమవుతుందోనని భయం గుపెట్లో బ్రతుకుతున్నాం అంటూ ప్రజలు చెబుతున్నారు. రోజు వందల సంఖ్యలో టిప్పర్ లారీలు అతి వేగంతో విచ్చలవిడిగా తిరుగుతున్నాయి. డ్రైవర్ల ర్యాష్ డ్రైవింగ్ తో ప్రజలు రోడ్డుపై వెళ్లాలంటే భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. సంబంధిత అధికారులు స్పందించి అక్రమ మైనింగ్ క్రస్సర్ మిల్లులపై చర్యలు తీసుకొని బాంబు బ్లాస్టింగ్ ల నుండి విముక్తి కలిగించాలని ప్రజలు కోరుతున్నారు.

### కాలుష్యం కోరల్లో కార్మికులు...

క్వారీల నుంచి వెలువడే దుమ్ము ధూళి కారణంగా ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. అక్కడ పరిస్థితులు చక్కబడవని నిరాశ చెందిన కొన్ని కుటుంబాలు అక్కడ నుంచి చట్టప్రక్కల ప్రాంతాలకు వలస వెళ్లి పోతున్నారు. పేరేచర్ల చిన్న పలకలూరు పరిధిలోని పంట కాలుష్యానికి దెబ్బతింటున్నాయి.

కార్వింగ్ నిలిపివేయాలని పంచాయతీ తీర్మానాలు చేసినా అక్రమార్కులు ఆగడం లేదు. కనీస ప్రమాణాలు పాటించకుండా రాళ్ల క్వారీలో క్వారీయం జరిగేటప్పుడు నిర్వాహకులు కనీస ప్రమాణాలు పాటించడం లేదు. నిర్ణీత మేర రంధ్రాలను వేసి బ్లాస్టింగ్ చేయాలి. మైనింగ్ అధికారులు చెప్పిన విధంగా కాకుండా వందల అడుగుల్లో రంధ్రాలను వేసి నెల రోజులకు సరిపడా ఒక్కరోజులోనే కొండలను పిండి చేస్తున్నారు. ఎక్కువసార్లు బ్లాస్టింగ్ చేయడం వల్ల ధనవ్యయంతో పాటు కార్మికులకు ఎక్కువ మొత్తం చెల్లించాల్సి ఉంటుంది. దీనిని దృష్టిలో పెట్టుకొని వారి నిర్వాహకులు నెల రోజులకు సరిపడా ఒక్క రోజునే రాత్రి నిక్షేపాలను కొల్లగొడుతున్నారు.

### కార్మికులకు రక్షణ ఎక్కడా...?

భద్రతా ప్రమాణాలు పాటించని కార్మికులు.. వందల ఎత్తులో ఉన్న కొండలను పగలకొట్టేందుకు రాళ్ల కార్మికులు భద్రత ప్రమాణాలను పాటించాల్సి ఉంటుంది. కానీ ఇక్కడ అవేమీ కనపడట్లేదు. కొండలపై రాళ్లను పిండి చేసేందుకు ప్రతి ఒక్క కార్మికుడు తలకు హెల్మెట్, చేతులకు గ్లోజులు, కాళ్లకు బూట్లు ధరించాల్సి ఉంటుంది. అదేవిధంగా కొండలెక్కేటప్పుడు తాడు సహాయంతో పైకి ఎక్కాల్సి ఉంటుంది. నిర్వాహకులు చట్టపరమైన నిబంధనలను తుంగలో తొక్కి నింధనలకు విరుధంగా మైనింగ్ జరుగుతూ ఉండటం వలన కాలుష్యం విపరీతంగా పెరుతోంది. పెరిగిన కాలుష్యంలో పనులు చేసే కార్మికులకు భద్రతా కవచాలు, సదుపాయాలు సరిగా అందజేయక పోడం వలన వారు తరచూ అనారోగ్యం పాలవడమే కాక, ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇంత జరగుతున్నా కార్మికులకు జరగుతున్న అన్యాయం కనపడవు వినపడవు అన్న చందంగా అధికారులు వ్యవహరించడం ఇక్కడ గమనార్హం.

### ముడుపులు ఇస్తాం అక్రమ మైనింగ్ చేస్తాం...

బినామీ పేర్లతో మైనింగ్ చేసే బడా బాబులు అడ్డంగా దోచుకుంటున్నారు. సంబంధిత అధికారులకు నెలవారీ ముడుపులు చెల్లిస్తూ వారి అక్రమ మైనింగ్ వ్యాపారాన్ని యధేచ్ఛగా కొనసాగిస్తున్నారు. ప్రభుత్వానికి రావలసిన ఆదాయానికి మైనింగ్ ముఠాలు గండి కొడతున్నప్పటికి అధికారులు ఉదాశీనంగా వ్యవహరిస్తున్నారు. నెల నెలా ముడుపులు అందుకునే అధికారులు తుతూ మంత్రంగా తనిఖీలు చేస్తారు. కానీ అక్రమంగా మైనింగ్ చేసే ముఠాలపై చట్టపరమైన చర్యలు మాత్రం తీసుకోరు. స్థానిక ప్రజలు ఫిర్యాదులు చేస్తున్న మైనింగ్ మాఫియాకు అడ్డుకట్ట వేసి వారిపై చర్యలు తీసుకునేందుకు అధికారులు విముఖత చూపిస్తున్నారు. అక్రమ సంపాదనకు అలవాటుపడుతూ కోట్ల రూపాయలు దండుకుంటున్నారు. ఆర్థిక బలం, అంగబలం, రాజకీయ పలుకుబడితో తమకు అడ్డొచ్చిన వారిపై మైనింగ్ మాఫియా ముఠాలు తెగబడిన సంఘటనలు జరిగాయని స్థానిక ప్రజలు చెబుతున్నారు. అక్రమ మైనింగ్ ని ఆపే నాధుడే లేరా అంటూ ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు మామూళ్ల మత్తు వీడి ప్రభుత్వ ఆదాయనికి గండికొడుతూ అక్రమంగా మైనింగ్ చేస్తున్న మాఫియా ముఠాలపై చట్టపరమైన చర్యలు తీసుకొని, అనుమతులు లేని క్వారీలను పూర్తిగా మూసివేయాలని ప్రజలు కోరుతున్నారు.

# భవిష్యత్తులో ఉన్నత స్థితికి చేరుకోవాలి



**– బండారు జన్మదినోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే కన్నా**

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** పట్టణం లోని అమరావతి బస్ పాయింట్ నందు పట్టణ తెదేపా ఎస్సీ సెల్ అధ్యక్షులు బండారు నాగరాజు జన్మదిన వేడుకల్లో శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా నాయకులు ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసే బండారుకు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ భవిష్యత్తులో రాజకీయంగా మరింత ఉన్నతస్థితికి చేరాలని, పార్టీ అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేయాలని ఆశీర్వదించారు. ఆయనతోపాటు నరసరావుపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు దరువూరి నాగేశ్వరరావు, పలువురు ఎస్సీ సెల్ నాయకులు, కూటమి అనుబంధ సంఘాల బాధ్యులు తదితరులు ఉన్నారు.



# జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

**– ఎన్నికల హామీ మేరకు మూడవసారి మేళా నిర్వహణ**

**– గోడపత్రికలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కన్నా**

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఈ 20 నెలల్లో మూడోసారి నిరుద్యోగులకు అవకాశాలు కల్పించేందుకు జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని శాసనసభ్యులు కన్నా లక్ష్మీ నారాయణ తెలిపారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఇందుకు సంబంధించిన గోడపత్రికలు, కరపత్రికలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగాఅయన మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో నియోజ కవర్గంలో ప్రచార నిర్వహిస్తు న్నప్పుడు ఎక్కువ మంది యువత ఉద్యోగ అవకాశాలు కల్పించాలని నా దృష్టికి తీసుకువచ్చారన్నారు. చదువుకున్న విద్యార్థులు ఖాళీగా ఉండటంతో కుటుంబ ఆదాయం వనరులు కూడా మెరుగుపడకపోవడం నేను గమనించానన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యం, ఇచ్చిన హామీలకు నిలబెట్టుకునేందుకు ఫిబ్రవరి 6వ తేదీన విద్యా భవన్ లో మెగా జాబ్ మేళా జరుగుతుందన్నారు. 10వ తరగతి నుంచి డిగ్రీ పూర్తి చేసిన అర్హత కలిగిన విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. గోడపత్రికల ఆవిష్కరణ కార్యక్రమంలో నరసరావుపేట పార్లమెంటు తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు దరువూరి నాగేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు మస్తాన్ వలి, ఇతర నాయకులు తదితరులు ఉన్నారు.




# సమస్యలు పరిష్కరించండి మహాప్రభో..!



**మొదటి పేజీ తరువాయి**

౦ ప్రారంభించలేదని, వాటిని ప్రారంభించేలా చూడాలని కౌన్సిలర్ గోగిరెడ్డి మానసరెడ్డి కోరారు. నాడునేడు పథకం రద్దు కావటం వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పనులు మధ్యలో నిలచిపోయాయని కమిషనర్ అప్పలనాయుడు తెలిపారు. జనరల్ ఫండ్ ద్వారా పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. చెంచుపేట ఈద్గా నుంచి ప్రారంభించిన రోడ్డు పనులు అధికారులు నిర్లక్ష్యం వల్ల నిలిచిపోయాయని కొమరబత్తిని జయపాల్ ఆరోపించారు. వాటిని ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చారు. 17వ వార్డులో ఇంతవరకు ఒక్క అభివృద్ధి పని జరగలేదని, ఎన్ని సార్లు టెండర్లు పిలిచిన కాంట్రాక్టర్‌లు ఎందుకు ముందుకు రావటం లేదని అధికారులు చెబుతున్నారు. దీనికి ప్రధాన కారణం మున్సిపాలిటీలో నిధులు లేనట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. ఇది నిజమేనని ఎంఈ శ్రీకాంత్ తెలిపారు. ఇలాంటప్పుడు ఎందుకు టెండర్లు పిలుస్తున్నారని పిన్నారావు, పేరం సంజీవరెడ్డిలు ప్రశ్నించారు. పన్నుల రూపంలో నిధులు సమకూరుతూ ఉంటాయని, వాటిని అధారంగా టెండర్లు పిలుస్తుంటామని కమిషనర్ చెప్పారు. 11వ వార్డులో పిచ్చి మొక్కలు తొలగించాలని కౌన్సిలర్ కఠారి రత్నకుమారి, 4వ వార్డులో రోడ్డు నిర్మించాలని కౌన్సిలర్ అడుసుమల్లి వెంకటేశ్వరరావు, 14వ వార్డులో అభివృద్ధి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్ దాసరి వీరవసంతరావు, ఈద్గాను బాగు చేయించాలని కౌన్సిలర్ మొఘల్ ఆహ్మద్ బేగ్‌లు కోరారు. సమస్యలు పరిష్కరిస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు. శివాజీచౌక్‌లో రోడ్డుపై నిర్మిస్తున్న తృప్తి క్యాంటిన్ వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందని కౌన్సిలర్ ఆవుల కోటయ్య తెలిపారు. ఇబ్బందులు ఏర్పడితే తొలగిస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు.

### రూ.94 కోట్ల బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోదం..

తెనాలి పురపాలక సంఘ 202627 సంవత్సర బడ్జెట్ అంచనాలకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ప్రారంభ నిల్వను రూ.26కోట్లుగా పేర్కొనగా వచ్చే ఏడాది రూ.67 కోట్ల ఆదాయం సమకూరనున్నట్లు అధికారులు అంచనాలు రూపొందించారు. మొత్తం రూ.94 కోట్ల బడ్జెట్‌కు సభ్యులందరూ ఆమోదం తెలిపారు. సమావేశంలో వైస్ చైర్మన్ అత్తోట నాగవేణి, ఇన్‌ఛార్జి అసిస్టెంట్ కమిషనర్ డాక్టర్ మొవ్వా యేసుబాబు, పలువురు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల సంతృప్తి స్థాయిని మరింతగా మెరుగుపరిచేలా రెవెన్యూ సేవలు

– జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా




గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్ : జిల్లాలో రెవెన్యూ సేవలపై ప్రజల సంతృప్తి స్థాయిని ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా మరింతగా మెరుగుపరిచేలా తహసిల్దార్లు, వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లు బాధ్యతగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని ఎస్ ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో జరిగిన రెవెన్యూ అధికారుల వర్క్ షాప్ లో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దీర్ఘకాలికంగా ఉన్న రెవెన్యూ సమస్యలను సత్వరమే పరిష్కారం కోసం ప్రభుత్వం రెవెన్యూ శాఖలో ఇటీవల అనేక సర్క్యులర్స్ జారీ చేసిందన్నారు. నిషేధిత భూముల జాబితాలో ఉన్న కొన్ని రకాల భూములు తొలగింపుకు కలెక్టర్ జాయింట్ కలెక్టర్ స్థాయి నుంచి ఆర్డీవో, తహసిల్దార్ స్థాయిలోనే దరఖాస్తులు పరిష్కారించటానికి అవకాశం కల్పించారన్నారు. క్షేత్రస్థాయిలోని అధికారులు సక్రమంగా విచారణ ద్వారానే రెవెన్యూ సమస్యలు ఎక్కువ శాతం పరిష్కరించే అవకాశం ఉంటుందన్నారు. అందువలన నూతనంగా రెవెన్యూ శాఖలో జారీ చేసిన సర్క్యులర్ పై అవగాహన కోసం రెవెన్యూ డివిజన్ అధికారి స్థాయి నుంచి, తహసిల్దార్లకు, మండల సర్వేయర్లకు, క్షేత్రస్థాయిలో పనిచేసే విలేజ్ రెవెన్యూ అధికారులకు, గ్రామ సర్వేయర్లకు రెవెన్యూ వర్క్ షాప్ ను నిర్వహిస్తున్నామన్నారు. రెవెన్యూ సేవలు, దరఖాస్తులు సత్వరమే పరిష్కారం కోసం డివిజన్, మండల, గ్రామస్థాయి రెవిన్యూ సర్వే అధికారుల సామర్థ్యాలు పెంపుదలకు ప్రతి నెల రెవెన్యూ వర్క్ షాప్ లలో శిక్షణ నిర్వహించి రెవెన్యూ అంశాలను సమీక్షిస్తామని తెలిపారు. జిల్లాలో రెవిన్యూ అంశాలకు సంబంధించి ఐవీఆర్ఎస్ లో పబ్లిక్ పెర్సెప్షన్ లో ప్రజల పాజిటివ్ ఫీడ్ బ్యాక్ గతం కంటే మెరుగ్గా ఉందని, దీనిని మరింతగా మెరుగుపరచాలన్నారు. రెవెన్యూ సేవలకు సంబంధించిన దరఖాస్తులను ప్రజలను ఇబ్బంది పెట్టకుండా నిర్దేశించిన మార్గదర్శకాలు ప్రకారం సత్వరమే పరిష్కరించాలన్నారు. పిజీఆర్ఎస్ రెవెన్యూ క్లినిక్ లలో వచ్చిన దరఖాస్తులలో పరిష్కరించే అంశాలను క్షేత్రస్థాయిలో విచారణను సత్వరమే పూర్తి చేసి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. పరిష్కరించలేని అంశాలను పూర్తి వివరాలతో దరఖాస్తు దారులకు వివరించాలన్నారు. రెవిన్యూ సేవలు, దరఖాస్తులు పరిష్కారానికి సంబంధించి వ్యక్తిగత నోటీసులు కచ్చితంగా అందించాలన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఐవీఆర్ఎస్ సర్వే ద్వారా క్షేత్రస్థాయిలోని ఉద్యోగులు పనితీరు, వాస్తవ పరిస్థితులు ప్రజల ఫీడ్ బ్యాక్ ద్వారా తెలుస్తుందని చెప్పారు. దీని ప్రకారం ఉత్తమ పనితీరు కనపరుస్తున్న అధికారులను అభినందిస్తామని తెలిపారు. అదేవిధంగా విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటూ ప్రజలను ఇబ్బంది పెట్టే వారిని గుర్తించి మొదటిసారిగా జిల్లాస్థాయిలో ప్రత్యేకంగా కౌన్సిలింగ్ నిర్వహిస్తామన్నారు. అప్పటికే వారి పనితీరులో మార్పు రాకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విలేజ్ రెవెన్యూ అధికారులకు పొజిషన్ సర్టిఫికెట్లు జారీ చేసే అధికారం లేదని, నిబంధనలకు విరుద్ధంగా పొజిషన్ సర్టిఫికెట్లు జారీ చేస్తే వారిపై వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో అడంగల్ లో ఇతరుల సుమోటో కరెక్షన్స్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం వెంటనే చేపట్టాలన్నారు. మండల స్థాయిలో ప్రతి మంగళవారం తహశీల్దార్లు వీఆర్వోలు, సర్వేయర్లతో సమావేశం నిర్వహించి రెవిన్యూ సేవలు, దరఖాస్తుల పరిష్కారం పై సమీక్ష నిర్వహించి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ మాట్లాడుతూ నిషేధిత భూముల జాబితా తొలగింపుకు సంబంధించిన దరఖాస్తులను మూడు నెలల్లో నూరు శాతం పరిష్కరించాలన్నారు. గ్రామస్థాయి నుంచి అన్ని రెవిన్యూ ఫైళ్ళు ఈ ఆఫీస్ ద్వారానే కచ్చితంగా పంపించాలన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి మాట్లాడుతూ ఈ ఆఫీసులో వీళ్లు నమోదుకు మూడు రోజుల్లో మండల పరిధిలోని వీఆర్వోలు, ఆర్ఐలు, డిప్యూటీ తహశీల్దార్ లకు లాగిన్ లు అందించేలా తహశీల్దార్లు చర్యలు తీసుకోవాలన్నారు. నిషేధిత భూముల జాబితా నుంచి తొలగింపుకు రెవిన్యూ శాఖ జారీచేసిన సర్క్యులర్స్, మ్యూటేషన్స్, సుమోటో కరెక్షన్స్, తదితర రెవెన్యూ అంశాలకు సంబంధించిన దరఖాస్తులు పరిష్కారంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సమావేశంలో డిప్యూటీ కలెక్టర్ గంగరాజు, తెనాలి సబ్ కలెక్టర్ ఇంచార్జి లక్ష్మీ కుమారి, ఏడి సర్వేయర్ పవన్ కుమార్, ఆర్డీవో శ్రీనివాసులు, ఉదయం జరిగిన వర్క్ షాప్ లో గుంటూరు రెవిన్యూ డివిజన్ పరిధిలోని, మధ్యాహ్నం జరిగిన వర్క్ షాప్ లో తెనాలి రెవిన్యూ డివిజన్ పరిధిలోని తహశీల్దార్లు, మండల సర్వేయర్లు, వీఆర్వోలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 7న జడ్పీ స్థాయి సంఘ సమావేశాలు

గుంటూరు, జిల్లా పరిషత్ మేజర్ న్యూస్: జిల్లా ప్రజా పరిషత్ స్థాయి సంఘం సమావేశాలు ఫిబ్రవరి 7వ తేదీన జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి వి.జ్యోతిబాసు ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి స్థాయి సంఘం (ప్లానింగ్ మరియు ఫైనాన్స్), రెండవ స్థాయి సంఘం (గ్రామీణ అభివృద్ధి), నాలుగవ స్థాయి సంఘం ( విద్య మరియు వైద్యం), ఏడవ స్థాయి సంఘ (పనులు) సమావేశాలు జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హేనీ క్రిస్టినా అధ్యక్షతన చైర్ పర్సన్ ఛాంబర్లో ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. మూడవ స్థాయి సంఘం (వ్యవసాయం) సమావేశం జిల్లా ప్రజా పరిషత్ వైస్ చైర్మన్ సాంబిరెడ్డి నర్సిరెడ్డి అధ్యక్షతన జిల్లా ప్రజా పరిషత్ నాన్ ఏసీ మీటింగ్ హాల్లో, ఐదవ స్థాయి సంఘం (మహిళా సంక్షేమం) సమావేశం తెనాలి జడ్పీటిసి పిల్లి ఉమా ప్రణతీ అధ్యక్షతన డిప్యూటీ సీఈఓ ఛాంబర్ లో, ఆరవ స్థాయి సంఘం (సాంఘిక సంక్షేమం) సమావేశం జిల్లా ప్రజా పరిషత్ వైస్ చైర్మన్ బత్తుల అనురాధ అధ్యక్షతన సీఈఓ ఛాంబర్ లో ఉదయం 10:30 గంటల నుంచి 11:30 వరకు జరుగుతాయని ఆ ప్రకటనలో సీఈఓ పేర్కొన్నారు.



## ప్రతి అడుగు ప్రజా సమస్యలపైనే

వినుకొండ మేనేజర్ న్యూస్: ప్రతి అడుగు ప్రజల సమస్యపై ప్రతి ప్రశ్న- ప్రతి మాట ప్రజల భవిష్యత్తు పై ఆశ గా నిలిచిన ప్రయాణమే యువగళం పాదయాత్ర భవిష్యత్ ఆశాకిరణం నారా లోకేష్ యువగళం పాదయాత్ర చేపట్టి నేటికి 3 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా గా ఆంధ్రప్రదేశ్ చీఫ్ విప్ వినుకొండ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు మరియు డిసిసిబి చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు ఆధ్వర్యం లో కేక్ కటింగ్ కార్యక్రమంలో చేపట్టడం జరిగింది అదేవిధంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మోతడక వీరాచారి మరియు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..



## హత్యకు గురైన సాల్మన్ కుటుంబాన్ని పరామర్శించిన ఎస్సీ కమిషన్ కమిటీ సభ్యులు

మాచవరం, మేజర్ న్యూస్: పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గంలో పర్యటించిన రాష్ట్ర యస్సీ కమీషన్ కమిటీ, ఐదుగురు సభ్యులతో కలిసి మాచవరం మండలం పిన్నెల్లి గ్రామంలో నిజనిర్ధారణ.. పిన్నెల్లి గ్రామంలో హత్యకు గురైన మంద సాల్మన్ కుటుంబాన్ని పరామర్శించిన యస్సీ కమీషన్ కమిటీ. గ్రామంలోని ప్రజల వద్ద నుండి సమాచారం సేకరించి రాష్ట్ర ప్రభుత్వానికి తుది నివేదిక ఇవ్వనున్న కమిటీ. సాల్మన్ కుటుంబంతో పాటు నేరం మోపబడి జైల్లో ఉన్న పేతురు భార్యను కలిసి జరిగిన ఘటన గురించి వివరాలు సేకరించిన కమిటీ. సాల్మన్ హత్య వాస్తవ పరిస్థితులను క్షుణ్ణంగా తెలుసుకొని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడంతో పాటు సాల్మన్ కుటుంబానికి యస్సీ కమీషన్ కమిటీ అండగా ఉంటుందని తెలిపారు.. పిన్నెల్లి గ్రామంలోని హత్య గురైన మంద సాల్మన్ కుటుంబ సభ్యులతో పాటు, హత్య జరిగిన స్థలాన్ని పరిశీలించటం, నేరం మోపబడిన మోటమర్రి పేతురు భార్యతో మాట్లాడటం జరిగింది అని కమిటీ సభ్యులు అన్నారు. ఇరువురి మధ్య వ్యక్తిగత గొడవలు కాదని, పార్టీ గొడవలేనని మంద సాల్మన్ కుటుంబ సభ్యులు, నేరం మోపబడిన మోటమర్రి పేతురు భార్య కూడా పార్టీ గొడవలేనని కమిటీ వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కమిషన్ కమిటీ సభ్యులు ఆర్ సీతారాం, డాక్టర్ బాబు శ్రీపతి, బిక్షం మేకల, పాకంటి గౌతమ్ రాజు, రామాంజమ్మ , గురజాల ఆర్డీవో మురళీకృష్ణ, గురజాల డి.ఎస్.పి జగదీష్, దాచేపల్లి సి.ఐ భాస్కరరావు, మాచవరం తహసిల్దార్ ఎన్ నాగమల్లేశ్వరరావు, డిప్యూటీ ఎంపీడీవో వై పి ఏ ప్రసాద్, మాచవరం ఎస్సై పవన్ కుమార్ ఇవి శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# రక్తదానం ప్రాణదానంతో సమానం

– విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఇంచార్జి వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్



గుంటూరు జిల్లా పరిషత్, మేజర్ న్యూస్ : రక్తదానం ప్రాణదానంతో సమానమని, విద్యార్థులు అందరూ స్వచ్ఛందంగా రక్తదానానికి ముందుకు రావాలని విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఇంచార్జి వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణ, కిషోర్ పిలుపునిచ్చారు. చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో బుధవారం నిర్వహించిన రక్తదాన శిబిరంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం, గుంటూరు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ (జీజీహెచ్), తెనాలి జీజీహెచ్, గుంటూరులోని నీడ్స్ బ్లడ్ బ్యాంక్, తలసేమియా బ్లడ్ బ్యాంక్ ల సంయుక్త ఆధ్వర్యంలో ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి గుంటూరు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ (జీజీహెచ్) నుంచి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రామ్ నాయక్, తెనాలి జీజీహెచ్ నుంచి డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ జి.రాధా భాయ్, గుంటూరులోని నీడ్స్ బ్లడ్ బ్యాంక్ నుంచి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శాంతిశ్రీ, గుంటూరులోని తలసేమియా బ్లడ్ బ్యాంక్ నుంచి డాక్టర్ మణికంఠ హాజరయ్యారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఇంచార్జి వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రతి రెండు సెకన్లకు ఎక్కడో ఒకచోట ఎవరో ఒకరికి రక్తం అవసరం అవుతూనే ఉంటుందని తెలిపారు. రక్తదానం చేసిన తర్వాత శరీరం కోల్పోయిన రక్తాన్ని సుమారు 48 గంటల్లో తిరిగి భర్తీ చేసుకుంటుందని తెలిపారు. ఈ శిబిరంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ, విజ్ఞాన్స్ లారా, విజ్ఞాన్స్ ఫార్మసీ కళాశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. అనంతరం రక్తదానం చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా యూనివర్సిటీ ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్ మాట్లాడుతూ రక్తదానం మనిషికి ప్రాణం పోస్తే, మొక్కలు నాటడం వలన భవిష్యత్ తరాలకు ప్రాణవాయువును అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఇంచార్జి వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్, యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పీఎంవీ రావు, విజ్ఞాన్స్ లారా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే.ఫణీంద్రకుమార్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పీ.శ్రీనివాసబాబు, ఆయా విభాగాల డీన్లు, విభాగాధిపతులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా లక్ష్మీనరసింహస్వామి వారి 70వ కళ్యాణం

తరలివచ్చిన ఆంధ్ర తెలంగాణ రాష్ట్ర భక్తులు

మాచవరం, మేజర్ న్యూస్: మాచవరం మండలం మొర్జంపాడు గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి 70వ కళ్యాణ మహోత్సవ వేడుకలు బుధవారం దేవస్థాన ఆవరణలోని కళ్యాణమండపంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి రామా నాయక్ ఆధ్వర్యంలో స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూలతో అలంకరించి మేళతాళాలతో స్వామివారిని కళ్యాణమండపద్దకు చేర్చారు. దంపతుల సమేతంగా స్వామివారికి తలంబ్రాలు పోసి కళ్యాణం నిర్వహించారు ఈ కళ్యాణ వేడుకలకు ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కళ్యాణం అనంతరం వేలాదిమందికి దాతల సహాయంతో దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మాచవరం ఎస్సై పవన్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామంలో ప్రత్యేక పోలీస్ బందోబస్తు నిర్వహించారు కళ్యాణ వేడుకలు సందర్భంగా గ్రామంలో బంధువులతో స్నేహితులతో తిరునాల వాతావరణం కనిపించింది పలు స్వచ్ఛంద సంస్థల వారు భక్తులకు ఉచిత ప్రసాదాలు అందజేశారు.



# రాష్ట్రం గర్వించేలా కొండవీడు ఉత్సవాలు



మొదటి పేజీ తరువాయి

నిర్వహించారు. కొండవీడును సందర్శించిన మాజీమంత్రి, జిల్లా కలెక్టర్ ఉత్సవాల ఏర్పాట్లు, పర్యాటకులకు కల్పించాల్సిన సౌకర్యాలపై విస్తృతంగా చర్చించారు. అనంతరం ఇరువురూ విలేకరులతో మాట్లాడారు. ముందుగా స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపతిపుల్లారావు మాట్లాడుతూ ఫిబ్రవరి 7,8 తేదీల్లో కొండవీడు హెరిటేజ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నామని,ఈ ఉత్సవాల తొలిరోజున ప్రత్యేక అతిథిగా రాష్ట్ర పర్యాటక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేశ్ హాజరవుతారని తెలిపారు. అలానే రెండోరోజు మరో ఇద్దరు మంత్రులు వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేశామని, వారి అంగీకారం కోసం ఎదురుచూస్తున్నామని చెప్పారు. కేంద్రమంత్రి పెమ్మసానితో సంప్రదిస్తున్నామని, ఆయన కూడా వచ్చేలా చూస్తామన్నారు. కొండవీడు కోట కేంద్రంగా శ్రీకృష్ణదేవరాయలు, రెడ్డిరాజులు పాలన సాగించారని, ఆనాటి ఘన కీర్తికి అద్దం పట్టేలా, నాటి చరిత్ర..వైభవం నేటి తరాలకు తెలిసేలా ఒక ప్రత్యేక గీతాన్ని రూపొందిస్తున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. తొలిరోజున ఆ గీతాన్ని విడుదల చేస్తామన్నారు. కొండవీడు కోటలో చేపట్టాల్సిన నిర్మాణాలకు సంబంధించి పురావస్తుశాఖ అనుమతులు లభించినందున కోటపై ఉన్న లక్ష్మీనరసింహస్వామి ఆలయం, దర్గా, మసీదులకు మరమ్మతులు చేయించనున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. ఫిబ్రవరి 10 వ తేదీ నుంచి వేసవి ముగిసేవరకు రాత్రిళ్లు కూడా పర్యాటకులు కోటపై బసచేసేలా ప్రత్యేక టెంట్ లు ఏర్పాటు చేయబోతున్నామని, వారికి అవసరమైన వసతి, భోజన ఏర్పాట్లకోసం ప్రసిద్ధి చెందిన ఆహారతయారీ, సరఫరా కేంద్రాలను కూడా కోటపైనే ఏర్పాటుచేసేలా చర్యలు చేపట్టినట్టు ప్రత్తిపాటి పేర్కొన్నారు. అలాగే కొత్తపాలెంలోకి వెళ్లే పనిలేకుండా ఊరి బయట నుంచే కొండవీడుకోటకు చేరేలా మార్గాన్ని ఏర్పాటుచేశామని, అదే విధంగా చౌడవరం నుంచి కోటకు వచ్చే మార్గంలోని 5 కిలోమీటర్ల టన్నెల్ నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభమయ్యేలా చూస్తామన్నారు. ఈ టన్నెల్ రూ.220 కోట్ల అంచనావ్యయంతో నిర్మిస్తామని గతంలోనే చంద్రబాబు ప్రకటించారని, గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఆ ప్రక్రియ నిలిచిపోయిందన్నారు. టన్నెల్ పూర్తయితే, గుంటూరు నుంచి నేరుగా కోటకు వచ్చేవారికి దూరం తగ్గి, ప్రయాణం సౌకర్యవంతంగా ఉంటుందని ప్రత్తిపాటి తెలిపారు.టన్నెల్ నిర్మాణాన్ని 2026లో పూర్తయ్యేలా చూడాలని గతంలో ముఖ్యమంత్రిని కలిసినప్పుడు తెలియచేయడం జరిగిందని, సీఎం కూడా సానుకూలంగా స్పందించారని ప్రత్తిపాటి వివరించారు. ఇకపై ప్రతి ఏటా ఫిబ్రవరి తొలి శని, ఆదివారాలు కొండవీడు కోట ఉత్సవాలు నిర్వహిద్దామన్న జిల్లా కలెక్టర్ సూచనకు అంగీకరించినట్టు ప్రత్తిపాటి చెప్పారు. ఇకపై ప్రతిఏటా జనవరి 18 (ఎన్టీఆర్ వర్ధంతి) నుంచి జనవరి 23 (లోకేశ్ జన్మదినం) వరకు చిలకలూరిపేటలో జాతీయస్థాయి ఎడ్లపందేలు క్రమం తప్పకుండా నిర్వహిస్తామని, అలానే ప్రతి ఏటా ఫిబ్రవరి తొలి శని, ఆదివారాలు రెండురోజులు కొండవీడు చారిత్రక ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు.

**5వ తేదీన ఉత్సవాల ప్రాశస్త్యం తెలిసేలా ప్రత్యేక కర్టెన్ రైజర్**

కొండవీడు ఉత్సవాల ప్రచార కార్యక్రమానికి సంబంధించిన కర్టెన్ రైజర్ కార్యక్రమాన్ని ఫిబ్రవరి 5న నిర్వహించనున్నామని ప్రత్తిపాటి చెప్పారు. కొండవీడు కోటకు ఎంతో ఘనమైన చరిత్ర ఉందని, కొండపై మూడుచెరువులు, దేవాలయాలు, మసీదు వంటి విశిష్ట ప్రదేశాలు ఉండటం దేశంలో ఎక్కడా లేదని ప్రత్తిపాటి చెప్పారు. ప్రభుత్వ సహకారంతో ప్రతి ఏటా ఇకపై ఉత్సవాలు ఘనంగా నిర్వహించేలా శక్తివంచన లేకుండా ప్రయత్నిస్తామని ప్రత్తిపాటి చెప్పారు. కొండవీడు ఉత్సవాల ప్రాధాన్యత, వైభవాన్ని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా విభాగాలు, కూటమి పార్టీల సోషల్ మీడియా విస్తృతంగా ప్రచారం చేయాలని ప్రత్తిపాటి విజ్ఞప్తి చేశారు.

**యువత, విద్యార్థులు, మహిళలు మెచ్చేలా కొండవీడు ఉత్సవాల నిర్వహణ : జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా**

" మన జిల్లాలో కొండవీడు ఉత్సవాలు ఇప్పుడు మూడోసారి జరుగుతున్నాయి. ఉత్సవాల ఏర్పాట్లపై నేడు పలు శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించడం జరిగింది. పర్యాటకులకు కల్పించాల్సిన సౌకర్యాలు. సాంస్కృతిక కార్యక్రమాలపై చర్చించాము. ఆహ్లాదకరమైన వాతావరణంలో ఫిబ్రవరి 7వ తేదీన ఉదయం యోగాకార్యక్రమంతో ఉత్సవాలు ప్రారంభించనున్నాం. 7, 8 రెండు రోజులు ఉదయం 10 నుంచి సాయంత్రం 6 వరకు వివిధ రకాల కార్యక్రమాలు ఉంటాయి. ఉత్సవాల్లో భాగంగా హెలికాప్టర్ రైడింగ్, బోటింగ్, హార్స్ రైడింగ్, రాక్ క్లైంబింగ్, లేజర్ షో, ఫ్లవర్ షో, శాండ్ ఆర్ట్ వంటివి ఏర్పాటు చేస్తున్నాం. కొండ దిగువన పార్కింగ్ ఏర్పాటుచేశాం. పర్యాటకులకోసం ఉచిత బస్సులు ఏర్పాటు చేయనున్నాం. పర్యాటకులు తప్పనిసరిగా బస్సుల్లోనే రావాలి. విద్యార్థినీ విద్యార్థుల్లోని ప్రతిభను ప్రోత్సహించేలా నృత్యం, గానం, నటన సహా వారికోసమే కొన్ని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబోతున్నాం. చివరిరోజున జబర్దస్త్ బృందంతో వినోద కార్యక్రమం.. గాయని గీతామాధురితో సంగీత విభావరి, ఒడిశా, ఉత్తరాంధ్ర కళాకారులతో ప్రత్యేక నృత్య ప్రదర్శనలు నిర్వహించనున్నాం." అని జిల్లా కలెక్టర్ శ్రీమతి కృతికా శుక్లా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎస్పీ జీ.వి.సంతోష్, డిఎఫ్వో కృష్ణప్రియ, ఆర్డీవో మధులత, వివిధ శాఖల అధికారులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, పోపూరి వెంకయ్య, సొసైటీ చైర్మన్ సుబ్బారావు, మద్దూరి శ్రీనివాస రెడ్డి, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, కూటమి నాయకులు, గ్రామ నాయకులు, ఎమ్మార్వో, ఎంపీడీవోలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉండాలి




**జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ సలీం భాష**

**గుంటూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉండే విధంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని గుంటూరు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ సలీం భాష పేర్కొన్నారు. గుంటూరు నగరంలోని కె ఎస్ ఆర్ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల, అదే ప్రాంగణంలో ఉన్న ప్రాథమిక పాఠశాల, హిందూ కాలేజ్ హై స్కూల్ , యాదవ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నల్లపాడు లను ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో విద్యార్థుల సామర్థ్యాలు, పదో తరగతి విద్యార్థులకు జరుగుతున్న 100 రోజుల ప్రణాళిక అమలు తీరును, 9వ తరగతి విద్యార్థుల సిలబస్ పరిశీలించారు ఆయా పాఠశాలల లో వచ్చే విద్యా సంవత్సరానికి విద్యార్థుల నమోదు పెంచేందుకు ఇప్పటినుండే గ్రామస్తులు, తల్లిదండ్రుల సహకారంతో తమ క్యాచ్ మెంట్ ఏరియాలో ఉన్న విద్యార్థులందరినీ తమ పాఠశాలలో చేరే విధంగా ప్రణాళిక ఏర్పరుచుకో వాలన్నారు. ఈ సందర్భంగా హిందూ కాలేజీ హైస్కూల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్నబడి భోజనమును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు కోడిగుడ్లు, చిక్కిలను పరిశీలించి వాటిపై ఉన్న గడువును ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పరిశీలించుకోవాలని నాణ్యత విషయంలో రాజీ పడవద్దని సలీం భాష అన్నారు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి నూరు శాతం జి ఏఫ్ ఎల్ ఎన్ సాధించాలని అన్నారు.

# సాయంత్రం 7 గం.లకే మూతబడ్డ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

మొదటి పేజీ తరువాయి



సిబ్బంది నీరు కారుస్తున్నారు అంటానికి ఇదే ఒక నిదర్శనం వివరాల్లోకెళ్తే ఇక్కడున్నటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఈ మండలంలో ఎనుకుబడిన ఏరియాలా ప్రజలకు మెరుగైన వైద్యం కోసం ఏర్పాటు చేసినప్పటికీ ఇక్కడ డాక్టర్లు నిర్లక్ష్య ధోరణితో ఉండటం ఇక్కడ ప్రజలు వైద్య నిమిత్తం ఎక్కువగా వస్తుంటారు ఉన్నప్పటికీ ఇక్కడ వైద్యులు సమయపాలన లేకపోవడం ఆదివారం రాకపోవటము ప్రతి ఒక్క ఆదివారం చూసుకుంటే ఒక్క స్టాఫ్ నర్స్ తో హాస్పటల్ మొత్తాన్ని నడుపుతున్న వైనం మనకు కనబడుతుంది కొందరు వ్యక్తులు వైద్యం కోసం వచ్చే ప్రజలకు అక్కడ వైద్యులు లేక వెనుతిరిగి వెళ్లిపోయిన పద్ధతి అక్కడికి వచ్చిన పేషెంట్లు మెడిసిన్స్ అడిగితే మెడిసిన్ ఇవ్వడానికి హాస్పటల్ సిబ్బంది వాళ్లు వెళ్లడానికి బద్ధకంతో మెడిసిన్ షీటు చూసి మా దగ్గర లేవు అని వెనుకకు పంపిన విధానం కూడా అక్కడ కనిపిస్తుంది. ఆదివారమైతే హాస్పటల్ వైపు చూసే నాధుడే ఉండరు అక్కడికి వెళ్లిన ప్రజలకు ఖాళీ కుర్చీలు ఖాళీ రూములే దర్శనమిస్తాయి కనీసం మెడికల్ షాప్ లో కూడా సిబ్బంది ఉండరు అదేవిధంగా 14 మంది పనిచేసే వాళ్లు ఉన్నప్పటికీ ఒకే ఒక్కళ్ళు నరుసు ఊడిచేవాళ్లు ఒకళ్ళు హాస్పటల్లో ఉండటము పట్ల హాస్పిటల్ సిబ్బంది ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు ఎంత అసమర్థతతో అనడానికి ఒక నిదర్శనంగా మారింది అదేవిధంగా ఈ ఆరోగ్య కేంద్రం కింద పలుకూరు పేరూరిపాడు సరికొండ పాలెం నాయుడుపాలెం ఇలా కొన్ని సబ్ సెంటర్స్ ఉన్నప్పటికీ అక్కడికి కూడా ఈ హాస్పిటల్ నుంచి డాక్టర్లు కానీ అక్కడ పనిచేసే సిబ్బంది కూడా అక్కడికి రావడం లేదు అని ఆ ప్రాంతానికి సంబంధించిన ప్రజలు చెబుతున్నారు అదేవిధంగా ఇక్కడ కొంతమంది స్టాఫ్ వాళ్లు వారానికి ఒకసారి నెలకి ఒకసారి వస్తున్నారు రోజు రాకుండానే అటెండెన్స్ వేసుకుంటూ ఉండటమే కాకుండా అక్కడ ఉన్నటువంటి రక్త పరీక్ష కేంద్రాలు ఖరీదైనటువంటి రక్త పరీక్ష మిషన్స్ ఉన్నప్పటికీ అక్కడ ఎలాంటి పరీక్షలు చేయకుండా పేద ప్రజలను పరీక్ష చేయించుకుంటానికి బయటకు పంపిస్తున్నారు అని కూడా ప్రజలు చెబుతున్నారు కొంతమంది ఆఫ్ నిక్కర్ మీద హాస్పటల్ దగ్గరికి వచ్చి అటెండెన్స్ వేసుకొని వెళ్లిపోయారు అని అక్కడ ఉన్న ప్రజలే చెబుతున్నారు ఇలా నిర్లక్ష్యంగా ఉన్నటువంటి డాక్టర్లపై స్టాఫ్ పై ఎంక్వయిరీ జరిపించి వాళ్లపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజల అధికారులను కోరుతున్నారు

# రేపు ప్రారంభమయ్యే ఎగ్జిబిషన్ జయప్రదం చేయండి



**గుంటూరు మేజర్ న్యూస్ :** అఖిల భారత కిసాన్ సభ జాతీయ కౌన్సిల్ సమావేశాలు సందర్భంగా రేపు సాయంత్రం 4 గంటలకు ప్రారంభమయ్యే ఎగ్జిబిషన్ జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం సూర్యనారాయణ కోరారు. బుధవారం బ్రాడీపేట లోని రైతు సంఘం ఆఫీసులో ఆయన మాట్లాడుతూ అఖిల భారత కిసాన్ సభ జాతీయ కౌన్సిల్ సమావేశాలు సందర్భంగా రేపటినుండి ఫిబ్రవరి 1 వరకు శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఎగ్జిబిషన్ 4 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఆచార్య ఎన్. జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఆర్ శారద జయలక్ష్మి దేవి ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం వికసిత్ భారత్ 2047 అనే అంశంపై ఏ ఐ కె ఎస్ ప్రధాన కార్యదర్శి విజు కృష్ణన్ , మాజీ ఎంపీ మధు, మాజీ ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు, రిటైర్ ప్రొఫెసర్ ఎన్ వేణుగోపాలరావు, ఆర్ వీర రాఘవయ్య తదితరులు పాల్గొని ప్రసంగిస్తాతన్నారు. అనంతరం జరిగే సాంస్కృత కార్యక్రమాలు ప్రదర్శించడం జరుగుతుందన్నారు. గుమ్మడి గుంటూరు జిల్లాలోని ప్రజానీకం పాల్గొని జయప్రదం చేయాలని రైతు సంఘం తరఫున విజ్ఞప్తి చేస్తున్నామనారు.

# అంజుమాన్ భూముల పర్యవేక్షణ మనందరి బాధ్యత: వైసీపీ నేతలు




**గుంటూరు మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం లోఅంజుమాన్ భూములను అన్యాక్రాంతం చేయడానికి కొందరు నేతలు ప్రయత్నం చేస్తున్నారని, ఇటువంటి ముస్లిం, ప్రజా వ్యతిరేక విధానాలను ఎంత మాత్రం సహించేది లేదని ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం నగర అధ్యక్షురాలు తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త షేక్ నూరి ఫాతిమా పేర్కొన్నారు. అవసరం ఐతే పార్టీ పరంగాను పోరాటానికి సిద్ధం కావాలని వారు పిలునిచ్చారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంటూరు జిల్లా కార్యాలయం నందు ఈనెల 30వ తేదీ అంజుమాన్ భూముల పర్యవేక్షణ కోసం జరగనున్న ర్యాలీ గురించి జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షులు పఠాన్ సైదా ఖాన్ ఆధ్వర్యంలో రాష్ట్ర, జిల్లా, మండల మైనార్టీ విభాగ కమిటీ సభ్యులతో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం నగర అధ్యక్షురాలు తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త షేక్ నూరి ఫాతిమా పాల్గొన్నారు.

# ఉత్తమ విధులు నిర్వర్తించినందుకు వరించిన ప్రతిభా పురస్కారం





**మేడికొండూరు, మేజర్ న్యూస్ :** అటవీ శాఖలో ఉత్తమ విధులు నిర్వర్తించినందుకు గాను ఉన్నతాధికారుల నుంచి ప్రతిభా పురస్కారం ఆమెకు దక్కింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అటవీ శాఖ ప్రధాన కార్యాలయం మంగళగిరి నందు ఫారెస్ట్ రేంజ్ అధికారినిగా శ్రీవిద్య సమర్థవంతంగా ఉత్తమ విధులు నిర్వహించినందుకు ప్రతిభా పురస్కారం లభించింది.సోమవారం గుంటూరులో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయా చేతుల మీదుగా ఈ గౌరవ పురస్కారం తీసుకున్నారు. గతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి , ఉప ముఖ్యమంత్రి పలు ప్రధాన కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించినందుకుగాను ఈ పురస్కారం ఆమెకు దక్కింది. పురస్కారం లభించిన శ్రీవిద్యను జిల్లా ప్రధాన అటవీ శాఖ అధికారి సహచర సిబ్బంది అభినందించిన వారిలో ఉన్నారు.

## ప్రభుత్వ పెన్షన్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి...

### అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కె. అనితా దేవి



**పొన్నూరు,మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పెన్షన్ పథకాన్ని అసంఘ టిత కార్మికులు, చిరు వ్యాపారులు సద్విని యోగం చేసుకోవాలని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ అనితా దేవి కోరారు. ప్రభుత్వ పెన్షన్ పథకంపై బుధవారం పొన్నూరు పట్టణంలో ఆమె అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా అసంఘటిత కార్మికులకు పెన్షన్ పథక కరపత్రాలను అందజేసి మాట్లాడారు. ప్రధాన మంత్రి శ్రమ్ యోగి మాన్ ధన్ పెన్షన్ పథకం అసంఘటిత రంగాల వారికి, చిరు వ్యాపారులకు ఎంతో ప్రయోనకరమన్నారు. నెలసరి రూ.15 వేలలోపు ఆదాయం ఉన్న అసంఘటిత కార్మి కులు, రూ.కోటిన్నరలోపు వార్షిక ఆదాయం ఉన్న వ్యాపారులకు ఈ పథకం వర్తిస్తుందన్నారు. 18 నుంచి 40 సంవత్సరాల వయస్సు కలిగిన వారు ఈ పథకంలో చేరవచ్చన్నారు. వయ స్సును బట్టి లబ్ధిదారు నెలసరి రూ.55ల నుంచి రూ.200ల వరకు ప్రీమియం చెల్లించాలన్నారు. లబ్ధి దారుకు 60 ఏళ్ల వయస్సు వచ్చాక నెలసరి రూ.3 వేల వంతున పెన్షన్ వస్తుందన్నారు. ఈ పథకం కింద లబ్దిదారు ఎంత చెల్లిస్తారో అంతే మొత్తం కేంద్ర ప్రభుత్వం వేసి పెన్షన్ చెల్లిస్తుందని తెలియజేశారు. ఒక వేళ లబ్దిదారు మరణిస్తే వారి భాగస్వామికి అందులో 50% శాతం వస్తుందన్నారు. కార్యక్రమంలో కార్మికులు, చిరు వ్యాపారులు పాల్గొన్నారు.

## ఇన్నోవేటర్స్ లీగ్ వివా విద్యార్థుల ప్రతిభ



**పెదకాకాని మేజర్ న్యూస్ :** పంజాబ్ రాష్ట్రంలోని మొహాలిలో గల ప్రతిష్టాత్మక ప్లాక్షా యూనివర్శిటి నిర్వహించిన "యంగ్ ఇన్నోవేటర్స్ లీగ్ " పోటీల నందు నందు వివా విద్యార్థులు బండి మిత్రశ్రీ, అక్కినేని రన్విత రూపొందించిన " స్మార్ట్ సెల్ఫ్ క్లీనింగ్ యూరినల్ సిస్టమ్ యూజింగ్ ఫోటో కేటాలసిస్ ఫర్ సస్టైనబుల్ శానిటేషన్" ప్రథమ స్థానం సాధించినట్లు వివా ది స్కూల్ వైస్ ఛైర్మన్ వాసిరెడ్డి మహాదేవ్ తెలిపారు. దేశవ్యాప్తంగా 680కుపైగా పాఠశాలలు ఈ లీగ్ నందు పాల్గొనగా వివా విద్యార్థులు ప్రథమ బహుమతి దక్కించుకున్నట్లు తెలిపారు. అవిష్కరణాత్మక ఆలోచన, శాస్త్రీయ విశ్లేషణ, సామాజిక ప్రయోజనం, భవిష్యత్తు రూపకల్పన వంటి అంశాలను న్యాయనిర్ణేతలు పరిగణలోనికి తీసుకొని ఈ ప్రాజెక్టకు ప్రథమ స్థానం కల్పించారని తెలిపారు. పబ్లిక్ శానిటేషన్ రంగంలో రోజువారీగా ఎదురయ్యే సమస్యలు నీటి వృధా, అపరిశుభ్రత, సూక్ష్మ క్రిముల పెరుగుదల వంటి సమస్యలను పరిష్కరించడానికి కాంతి ప్రభావంతో ఫోటో కెపాలసిస్ విధానంతో యూరినల్ ఉపరితలాలను ఆటోమేటిక్ గా శుభ్రం చేసే ఆవిష్కరణకు ఈ ఎగ్జిబిషన్ నందు ప్రథమ బహుమతి లభించిందని వివరించారు. అనంతరం మిత్రశ్రీ, రన్వితను చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్, పాలక సభ్యురాలు వాసిరెడ్డి ప్రత్యూష, డైరెక్టర్ ఎల్ టి కమాండర్ కె.ఎస్ రావు. ప్రిన్సిపాల్ సి.హెచ్ సరళ, ప్రాజెక్ట్ మెంటర్ వై. ప్రసాదరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

# తెలుగుదేశం పార్టీకి బలం బలగం కార్యకర్తలే

### –గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ కార్యదర్శి జగదీష్ కుమార్




**పెదకాకాని మేజర్ న్యూస్ :** భారతదేశంలో ఏ ప్రాంతీయ పార్టీకి లేనంత కార్యకర్తలు ఒక్క తెలుగుదేశం పార్టీకే ఉన్నారని తెలుగుదేశం పార్టీకి బలం బలగం కూడా కార్యకర్తలేనని గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ కార్యదర్శి పడమట జగదీష్ కుమార్ పేర్కొన్నారు గుంటూరు పార్లమెంటు నియోజకవర్గం కార్యదర్శిగా నియమితులైన జగదీష్ కుమార్ మర్యాదపూర్వకంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ను కలుసుకున్నారు ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు పార్టీ విధానాలు ఆలోచనలు సిద్ధాంతాలపై అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం కార్యకర్తలకు తెలియజేసి అన్ని ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయాలని నారా లోకేష్ తెలిపినట్లు తెలిపారు గత ప్రభుత్వంలో కార్యకర్తలు పడ్డ ఇబ్బందులు చేసిన త్యాగాలు గుర్తుంచుకొని తెలుగుదేశం పార్టీ వారికి అండగా ఉంటుందని వారికి భరోసా కల్పించాలని సూచించినట్లు తెలిపారు అధినేత విజన్ ప్రణాళికలు పార్టీ సిద్ధాంతాలు కార్యకర్తలకు తెలియజేసి 2029 నాటికి పార్టీని పూర్తిగా బలోపేతం చేయాలని సూచించినట్లు తెలిపారు ఈ సందర్భంగా పడమట జగదీష్ కుమార్ మాట్లాడుతూ తనపై అచంచలమైన విశ్వాసంతో పొన్నూరు శాసనసభ్యులు సంఘం డైరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ తనకు కల్పించిన గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ కార్యదర్శి పదవికి వన్నె తెచ్చే విధంగా ప్రవర్తిస్తానని పార్టీ క్యాడర్ను సమన్వయ పరచుకొని పార్టీ పురోభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు రాష్ట్రంలో శర వేగంగా జరుగుతున్న అమరావతి అభివృద్ధిని చూసి ఓర్వలేక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొడతామని తెలిపారు ప్రజలు ఎప్పుడు సంక్షేమం అభివృద్ధికి పట్టం కడతారని ఈ రెండిటిని నమ్ముకొని తెలుగుదేశం పార్టీ పనిచేస్తుందని తెలిపారు తెలుగుదేశం పార్టీ మూల సిద్ధాంతాలకు అనుగుణంగా కార్యకర్తలను తయారు చేయడంతో పాటు జరుగుతున్న అభివృద్ధిని ప్రజలకు తెలియజేస్తామని తెలిపారు టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం ఐకమత్యంతో ముందుకు వెళ్లే విధంగా మూడు పార్టీల నాయకులను కార్యకర్తలను సమన్వయం చేసుకొని ముందుకు వెళ్తామని జగదీష్ కుమార్ తెలిపారు తెలుగుదేశం పార్టీ కార్యకర్త అందరికీ అధినేత అనే సిద్ధాంతానికి కట్టుబడి పని చేయడం జరుగుతుందని తెలిపారు.

# సాగర్ సిమెంట్స్‌లో 37వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవం ముగింపు వేడుకలు

### –ముఖ్య అతిథిగా డిటిఓ సంజీవ్ కుమార్



రహదారి భద్రతా పోస్టర్ లు ప్రదర్శిస్తున్న డిటిఓ,ఎంవిఐ, ఫ్యాక్టరీ ఉద్యోగులు



రోడ్డు భద్రతా నిబంధనలపై విద్యార్థులకు వివరిస్తున్న డిటిఓ

**దాచేపల్లి, మేజర్ న్యూస్:** పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం గామాలపాడు శివారులోని సాగర్ (ఆంధ్ర )సిమెంట్స్ లిమిటెడ్ లో మంగళవారం 37 వ జాతీయ రహదారి భద్రతా మాసొత్సవం -2025 ముగింపు వేడుకలు నిర్వహించారు. సడక్ సురక్ష జీవన్ రక్ష అనే థీమ్ తో జరిగిన ఈ ముగింపు వేడుకలకు పల్నాడు జిల్లా రవాణా అధికారి సంజీవ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డిటిఓ భద్రత పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఉద్యోగులు కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమ నిబంధనలు అవగాహన వంటి అంశాలపై ప్రత్యేకంగా కొన్ని ఉదాహరణలతో సవివరంగా వివరించారు. రోడ్డు ప్రమాదాలు జరిగితే కుటుంబం ఎంత తీవ్రమైన ఇబ్బందులు పడుతుందో ఆలోచింపజేసేలా వివరించడం వివరించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని కోరారు. అతివేగం ప్రమాదం అని, వాహనానికి వాహనానికి మధ్య దూరం పాటించాలని సూచించారు. ఐఎస్ఐ నాణ్యమైన హెల్మెట్ ధరించాలని, మద్యం తాగి వాహనాలు నడపరాదని, నియమాలు పాటించకపోతే జరిగే పరిణామాలు ఏ విధంగా ఉంటాయో తెలియజేశారు.
అనంతరం సాగర్ సిమెంట్స్ వైస్ ప్రెసిడెంట్ సుబ్బారావు మాట్లాడుతూ 2026 సంవత్సరంలో సాగర్ సిమెంట్స్ యాజమాన్యం జీరో ప్రమాదాలు జరగకుంటా, రోడ్డు భద్రత నియమాలు పాటించేలా చూస్తామని, డిటిఓ , పల్నాడు ఆర్.టి.ఓ అధికారులకు ఉద్యోగులు, కార్మికుల తరపున హామీ ఇచ్చారు . అదేవిధంగా డ్రైవింగ్ లైసెన్సులు ప్రతి పౌరుడికి అందేలా స్పెషల్ డ్రైవ్ పెట్టి ఇవ్వాలని కోరారు. రోడ్డుమీద ప్రమాదం జరిగితే జీవితాలు కూడా రోడ్డు మీద పడతాయని తెలియజేశారు.మాచర్ల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శేషి రెడ్డి భద్రత మాసోత్సవాల సందర్భంగా ఉద్యోగులు కార్మికుల చేత ప్రతిజ్ఞ చేయించారు. రోడ్డు ప్రమాదాలు నివారించి ఏటా పౌరుల భద్రత సంఖ్యను తగ్గించడం కోసం, ఈ భద్రత మాసోత్సవాలు ద్వారా రాష్ట్ర పౌరులకు అవగాహన కోసం ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేఫ్టీ మేనేజర్ హేమంత్, హెచ్ ఓ డి లు మణి ప్రసాద్,శంకర్ నారాయణ రెడ్డి, డాక్టర్ ఎస్ ఆర్ కె ప్రసాద్, రామకృష్ణ, భరత్ భూషణ్, నాగభూషణ్, వీర ప్రకాష్, గణేష్, నరసింహులు, మనోజ్ కుమార్ రెడ్డి , ఫణి కుమార్, మహేంద్ర వర్మ, శ్రీకాంత్, సి ఎస్ ఓ కొండారెడ్డి, నరేందర్, ఉద్యోగులు కార్మికులు, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

### ట్రక్కు డ్రైవర్లకు శిక్షణ కార్యక్రమం

జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు సందర్భంగా సాగర్(ఆంధ్ర )సిమెంట్స్ లో పనిచేసే ట్రక్కు డ్రైవర్లకు అదేవిధంగా సిమెంట్, రా మెటీరియల్ సరాఫరా చేసే ట్రక్కు డ్రైవర్లకు రహదారి భద్రతా వారోత్సవాల సందర్భంగా శిక్షణా కార్యక్రమం రోడ్డు మీద జరిగే ప్రమాదాలపై అవగాహన ట్రాఫిక్ నియమ నిబంధనల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు.


### విద్యార్థులకు రోడ్డు భద్రత పై అవగాహన సదస్సు

37వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా, స్థానిక నారాయణపురం దుర్గ పబ్లిక్ స్కూల్‌లో విద్యార్థిని, విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమావళిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పల్నాడు జిల్లా రవాణా శాఖ అధికారి జి. సంజీవ్ కుమార్ ,మాచర్ల మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ శేషిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులు రహదారిపై నడిచేటప్పుడు , వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను వివిధ ఉదాహరణలతో వివరించారు. రహదారి నియమ నిబంధనలను పాటించడం ద్వారా ప్రమాదాలను ఎలా నివారించవచ్చో విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు రోడ్డు భద్రతపై డిబేట్ (చర్చా పోటీలు) నిర్వహించి, గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.ద

ఈ సదస్సులో పాఠశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున శాస్త్రి , సాగర్ సిమెంట్స్ ప్రతినిధులు మణి ప్రసాద్, శంకర్ నారాయణ రెడ్డి , రామకృష్ణ, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ఫిబ్రవరి 17న సీబీఎస్సీ పదవ తరగతి పరీక్షలకు హాజరు అయ్యే విద్యార్థిని విద్యార్థులకు మోటివేషన్ క్లాసు డిటిఓ గారి చేత ఇవ్వడం జరిగింది.

## స్పైసెస్ బోర్డ్ మెంబర్‌గా బాధ్యతలు స్వీకరించిన కొత్తూరు వెంకట సుబ్బారావు

**గుంటూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** ఈరోజు చుట్టుగుంటలోని స్పైసెస్ బోర్డ్ ప్రాంతీయ కార్యాలయంలో, స్పైసెస్ బోర్డ్ డిప్యూటీ డైరెక్టర్ అనన్ దేవ్ వర్మ చేతుల మీదుగా కొత్తూరు వెంకట సుబ్బారావు స్పైసెస్ బోర్డ్ మెంబర్‌గా నియామక పత్రాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ బాధ్యత తనకు లభించేందుకు సహకరించిన రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి నూకల మధుకర్ కి, పూర్వ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు దగ్గుపాటి పురందేశ్వరికి, ప్రస్తుత బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ కి, గుంటూరు జిల్లా బీజేపీ అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావుకి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.వి. సుబ్బారావు, ప్రముఖ ఆడిటర్ రాఘవరావు, హైకోర్టు న్యాయవాది శ్రీనివాసరావు, జోసఫ్ శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రభుత్వం బీసీ సంక్షేమానికి పెద్దపీట



- ప్రభుత్వ పథకాల అమలుపై అసెంబ్లీలో జాయింట్ కమిటీ విస్తృత సమీక్ష సమావేశం
- సమావేశంలో నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు కీలక సూచనలు

నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వెనుకబడిన తరగతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, అందులో భాగంగా అమలవుతున్న వివిధ పథకాల పురోగతిపై శాసనసభ జాయింట్ కమిటీ బుధవారం విస్తృతంగా సమీక్ష నిర్వహించింది. ఆంధ్రప్రదేశ్ శాసనసభ హాల్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన ఈ సమావేశానికి జాయింట్ కమిటీ చైర్మన్ బీద రవిచంద్ర అధ్యక్షత వహించగా, కమిటీ సభ్యులుగా నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు, చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, పెదన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

## విద్యా, సంక్షేమ పథకాలపై విస్తృత చర్చ

బీసీ వర్గాలకు సంబంధించిన విద్యా, సంక్షేమ, మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్యక్రమాలపై లోతైన చర్చ జరిగింది. ముఖ్యంగా బీసీ సంక్షేమ పాఠశాలలు, ప్రీ మెట్రిక్ హాస్టళ్లు, పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లు, ట్యూషన్ ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం అమలు తీరుపై అధికారుల నుండి వివరాలు సేకరించారు. విద్యార్థులు చదువుకు దూరం కాకుండా ఉండేలా హాస్టళ్లలో వసతి, భోజనం, మౌలిక వసతులు మెరుగుపర్చాలని కమిటీ సభ్యులు సూచించారు. తల్లికి వందనం పథకం ద్వారా విద్యార్థుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే విధానంపై చర్చించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీ సమయానికి పూర్తి చేసి, ప్రతి విద్యార్థికి అవసరమైన విద్యా సామగ్రి అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## ఉన్నత విద్యకు ప్రోత్సాహం విదేశీ విద్య, స్టడీ సర్కిల్స్

బీసీ విద్యార్థులు ఉన్నత విద్యలో ముందుకు సాగేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్టీఆర్ విదేశీ విద్య పథకం, ఏపీ బీసీ స్టడీ సర్కిల్స్ పనితీరుపై కూడా సమీక్ష జరిగింది. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు నాణ్యమైన శిక్షణ, ఉచిత వసతి, పుస్తకాలు, కోచింగ్ అందేలా మరింత పటిష్ట చర్యలు తీసుకోవాలని కమిటీ అభిప్రాయపడింది.

## మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

బీసీ హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణాలు, బీసీ భవనాలు, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలు, ఎస్.ఆర్. శంకరన్ నాలెడ్జ్ సెంటర్ల ఏర్పాట్లలో వేగం పెంచాలని స్పష్టం చేశారు. పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేసి, నిధుల వినియోగంలో పారదర్శకత పాటించాలని అధికారులకు సూచించారు.

## మేనిఫెస్టో హామీల అమలుపై స్పష్టమైన దిశానిర్దేశం

బీసీలకు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలు పురోగతిపై కమిటీ సభ్యులు ప్రత్యేకంగా సమీక్షించారు. ప్రతి హామీని దశలవారీగా అమలు చేసేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని, జిల్లా స్థాయిలో నిరంతర పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని కమిటీ సూచించింది.

## ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు సూచనలు



నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని బీసీ విద్యార్థులకు ప్రభుత్వ పథకాల సమాచారం సకాలంలో అందడం లేదని, అవగాహన కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. హాస్టళ్లలో నాణ్యమైన ఆహారం, భద్రత, శుభ్రత తప్పనిసరిగా ఉండేలా క్రమం తప్పకుండా తనిఖీలు చేపట్టాలని అధికారులకు సూచించారు. బీసీ యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా నాలెడ్జ్ సెంటర్లు ఉపయోగపడేలా ప్రణాళికలు రూపొందించాలని అన్నారు.

## అధికారులు, సంఘాల ప్రతినిధుల పాల్గొనడం

ఈ సమావేశంలో శాసనసభ అధికారులు, బీసీ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీ, వివిధ విభాగాల ఉన్నతాధికారులతో పాటు రాష్ట్ర బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ అధికార ప్రతినిధి బాదుగుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొని తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. బీసీ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని వారు తెలిపారు.

## బీసీల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

ఈ జాయింట్ కమిటీ సమావేశం బీసీ వర్గాల సామాజిక, ఆర్థిక, విద్యా అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను మరింత బలోపేతం చేసే దిశగా కీలకంగా నిలిచిందని సభ్యులు అభిప్రాయపడ్డారు. ప్రతి అర్హుడికి సంక్షేమ ఫలాలు అందేలా సమిష్టి కృషితో ముందుకు సాగాలని కమిటీ పిలుపునిచ్చారు.

# నిర్మల ఫార్మసీ కళాశాలలో ప్రతిభావంతుల అభినందన కార్యక్రమం



మంగళగిరి మేజర్ న్యూస్ : మంగళగిరి - తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి ఆత్మకూరు నిర్మల కాలేజ్ ఆఫ్ ఫార్మసీ లో బుధవారం విద్యార్థుల అభినందనా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఇటీవల నిర్వహించిన అంతర్జాతీయ స్థాయి సదస్సులో విశిష్ట ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఘనంగా సత్కరించారు. ఈ నెల 22, 23 తేదీలలో గుంటూరు జిల్లా చౌడవరంలో ఉన్న చెబ్రోలు హనుమయ్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ లో అంతర్జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో నిర్మల కాలేజ్ ఆఫ్ ఫార్మసీ లో ఫార్మ్ డీ మొదటి సంవత్సరం చదువుతున్న చింత లహరి ఫార్మాస్యూటికల్ అనాలిసిస్, డ్రగ్ డెవలప్‌మెంట్ విభాగంలో ఉత్తమ ఈ-పోస్టర్ ప్రెజెంటేషన్‌కు మొదటి బహుమతి, అలాగే కె. భావ్య అదే విభాగంలో ఈ-పోస్టర్ ప్రెజెంటేషన్‌కు రెండవ బహుమతి గెలుచుకున్నారు. ప్రపంచంలోని వివిధ దేశాల నుంచి వచ్చిన అంతర్జాతీయ వక్తల చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు. ఈ ఘన విజయానికి గుర్తుగా కళాశాలలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ రెవరెండ్ సిస్టర్ జి నిర్మల జ్యోతి, ప్రిన్సిపాల్ డాక్టర్ బి పాముల రెడ్డి, అధ్యాపకులు శ్రీమతి జి సాయి శ్రీలక్ష్మి, సహ విద్యార్థులు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# ప్రసన్నాంజనేయ స్వామి రథోత్సవాన్ని ప్రారంభించిన

## - శాసనసభ్యులు యరపతినేని



పిడుగురాళ్ల మేజర్ న్యూస్ : పట్టణంలోని ప్రజాశక్తి నగర్ లోని ఎంపీడీవో కార్యాలయం వద్ద కొలువైయున్న సువర్చల సమేత ప్రసన్నాంజనేయ స్వామి వారి రథోత్సవం, కళ్యాణోత్సవం, 19వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే శ్రీనివాసరావు పాల్గొన్నారు. అనంతరం ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం నుండి ప్రారంభమైన రథోత్సవాన్ని ఎమ్మెల్యే గుమ్మడికాయ కర్పూర హారతి తో ప్రారంభించారు. ఈ రథోత్సవం దేవాలయం వద్ద నుంచి ఆంధ్ర బ్యాంక్ సెంటర్ వరకు వెళ్లి తిరిగి దేవాలయం చేరుకుంది. రథోత్సవం ఊరేగింపు కార్యక్రమంలో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు తోపాటు గురజాల ఆర్డీఓ మురళీకృష్ణ, గురజాల డి.ఎస్.పి జగదీష్ పిడుగురాళ్ల మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట శివ సుబ్బారావు పిడుగురాళ్ల పట్టణ ప్రముఖ డాక్టర్ ఉన్నం నాగమల్లికార్జునరావు ఇంకా పలువురు అధికారులు సిబ్బంది కూటమి నాయకులు కార్యకర్తలు దేవాలయం కమిటీ వారు పిడుగురాళ్ల పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు. భక్తులకు పెద్ద సంఖ్యలో వాటర్ ప్యాకెట్లను వాటర్ బాటిల్స్ ను పిడుగురాళ్ల పట్టణానికి చెందిన సృజన సహస్ర మినరల్ వాటర్,ను రాష్ట్ర తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భక్తులకు అందించడం జరిగింది. భక్తులకు ఆలయ కమిటీ వారు తీర్థ ప్రసాదాలతో పాటు దాతల సహాయ సహకారాలతో అన్న ప్రసాదాన్ని కూడా అధిక సంఖ్యలో అందించడం జరిగింది. ఈ ప్రాంత భక్తులే కాకుండా పలు ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై రథోత్సవములు పాల్గొన్నారు.

# ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్ కు అభినందనలు




గుంటూరు రూరల్ మేజర్ న్యూస్ : స్థానిక టి జె పి ఎస్ కళాశాల లో బి ఎస్ సి ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్ నల్లగొండ నరేష్ ను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి వి హెచ్ కామేశ్వర శాస్త్రి బుధవారం అభినందించారు. ఈ నెల 26 వ తేదీ అమరావతి లో జరిగిన గణతంత్ర దినోత్సవ కవాతు కార్యక్రమం లో గుంటూరు జిల్లా రెడ్ క్రాస్ తరుపున పాల్గొని ఉత్తమ ప్రతిభ కనపరచాడు. నరేష్ కి నిర్వహించిన అభినందన కార్యక్రమం లో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ... మా కళాశాల నుండి ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్ నరేష్ పరేడ్ కి ఎంపిక అవ్వడం చాలా సంతోషదాయకమైన విషయమని, దాదాపు వారం రోజులు శిక్షణ పొంది మన రాష్ట్ర రాజధాని అమరావతి లో ప్రథమంగా నిర్వహించిన ఘనతంత్ర వేడుకలలో కవాతు నిర్వహించడం చాలా ముదావహమని, అనంతరం హరీష్ కుమార్ గుప్త (ఐ పి ఎస్) డైరెక్టర్ జెనరల్ ఆఫ్ పోలీస్, ఆంధ్రప్రదేశ్ నుండి ప్రశంసా పత్రం తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు.

# మండల గ్రామాల్లో పొలం పిలుస్తుంది



దుగ్గిరాల మేజర్ న్యూస్ : దుగ్గిరాల మండల పరిధిలోని గ్రామాలలో తెనాలి సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఆర్ విజయబాబు ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. మొక్కజొన్న జొన్న పంటలను పరిశీలించారు. ఫిబ్రవరి 20 లోపు పంటను పూర్తి చేయాలని సూచించారు. యూరియా వాడకాన్ని తగ్గించాలని రైతులకు తెలియజేశారు. మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు ఆశించిందని, రైతులు నిరంతరం గమనిస్తూ, నివారణకు నాలుగు చొప్పున లింగాకర్షక బట్టలు ఉంచి పురుగు.ను అంచనా వేసి వేయాలన్నారు. కత్తెర పురుగు అధికంగా ఉంటే గ్రీన్ లేబుల్ పురుగు మందులైన ఏ మెక్టిన్ బెంజోయేట్ 5% మందును 80 గ్రాములు లేదా స్పినో సాడ్ 44%. మందును 60 మిల్లీ గ్రాములు ఎకరానికి ముప్పలు తడిచే విధంగా పిచికారి చేయాలని సూచించారు. కార్యక్రమంలో తెనాలి సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకు లు విజయబాబు, వి ఏ ఏ లు సాయికృష్ణ, మంజుల, ఎంపిఈఓ రాఘవ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మపూడి గ్రామంలో ముగిసిన ఉన్నత భారత్ అభియాన్ కార్యక్రమం



దుగ్గిరాల మేజర్ న్యూస్ : దుగ్గిరాల మండల పరిధిలోని తుమ్మపూడి గ్రామంలో మంగళగిరి నిర్మల ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో ఉన్నత భారత అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఉన్నత భారత అభియాన్ కార్యక్రమం కోఆర్డినేటర్ డాక్టర్ రేఖా నరేష్ బాబు పాల్గొని యూపీఏ లక్ష్యాలను విద్యార్థులు నిర్వహించబోయే సర్వేపై పలు సూచనలు చేశారు. గ్రామ సర్వే భవిష్యత్తు గ్రామ అభివృద్ధికి పునాది అవుతుందని సర్వేను బాధ్యతతో నిర్వహించాలన్నారు. గ్రామ కార్యదర్శి ఏ రవికుమార్, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ జె ప్రసన్నలక్ష్మి పాల్గొని విద్యార్థులకు మార్గదర్శకాలను అందజేశారు. కళాశాల అధ్యాపకులు ఎం శాంతి, స్టూడెంట్స్ కోఆర్డినేటర్స్ సిహెచ్ నాగేశ్వరరావు, ఎస్ బ్లెస్సీ. బి తేజ వివేక్, జి హర్షవర్ధన్, ఎంపీడీవో ఏ శ్రీనివాసరావు, సర్పంచ్ ఎస్ కె అ జీజున్ ఎంపిటిసి వాసిరెడ్డి లక్ష్మీదేవి, గ్రామ పార్టీ అధ్యక్షులు నర్రా శ్రీనివాసరావు, పాఠశాల హెచ్ఎం ఎస్.కె హుస్సేన్, కళాశాల సెక్రటరీ సిస్టర్ జి నిర్మల జ్యోతి, ప్రిన్సిపాల్ బి పాముల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆభరణాలు చోరీ

తెనాలి మేజర్ న్యూస్ : ఆభరణాలు చోరీకి గురైన సంగతి ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఐతానగర్‌లోని ఓ ఇంట్లో ఇటీవల రెడు బంగారు గాజులు, గొలుసులు అపహరణకు గురయ్యాయి. బుధవారం క్లూస్ టీం ఇంటిని పరిశీలించి ఆధారాలు సేకరించినట్లు తెలుస్తోంది. టూ టౌన్ పోలీసులు కేసు విచారిస్తున్నారు.

# పేకాట శిబిరంపై పోలీసుల దాడి

తెనాలి మేజర్ న్యూస్ : పేకాట శిబిరంపై రూరల్ పోలీసులు దాడులు నిర్వహించి జూదరులను అదుపులోకి తీసుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి మండలంలోని నేలపాడు గ్రామ పరిధిలో కొత్త పెట్రోలు బంకు వెనుక పొలాల్లో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో రూరల్ ఎస్ఐ కె ఆనంద్ తమ సిబ్బందితో బుధవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. తొమ్మిది మంది జూదరులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ. 10 వేలు స్వాధీనపరుచుకున్నారు.

## వ్యవసాయ కార్మిక సంఘం, కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో మైక్ ప్రచారం



**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** గుంటూరు వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జనవరి 29 నుండి ఫిబ్రవరి 1 వరకు జరిగే అఖిల భారత కిసాన్ సభలను జయప్రదం చేయాలని కోరుతూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో మండల గ్రామాల్లో మైక్ ప్రచారాన్ని ప్రారంభించారు. దుగ్గిరాల గ్రామం లోని ఉమ్మా రెడ్డి వెంకటేశ్వర్లు వేదిక వద్ద నుండి ఈమని, సిహెచ్ పాలెం, పేరు గల పూడి, పెదపాలెం, వీర్లపాలెం, పేద కొండూరు, శృంగారపురం, రే వేంద్రపాడు, తుమ్మపూడి, చిలువూరు, కేఆర్ కొండూరు, మంచికలపూడి, పెనుమూ లి గ్రామాల్లో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జెట్టి బాలరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాల్ని రద్దు చేయాలని పోరాటాలు, చేయగా ప్రభుత్వం చట్టాలను రద్దు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి, రద్దు చేయ.లేదని అన్నారు. వ్యవసాయం లాభసాటిగా ఉండేవిధంగా చట్టాలు తీసుకొస్తామని చెప్పి, రైతులను ఆదుకుంటామని మోసం చేసిందని విమర్శించారు. గుంటూరు వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరిగే అఖిలభారత కిసాన్ సభలను జయప్రదం చేయాలని బాలరాజు కోరారు. కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ భూ యజమానితో సంబంధం లేకుండా కార్డులు ఇవ్వాలని బ్యాంకు రుణాలు అందజేయాలని, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా కౌ లు రైతుకు సహాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏ నాగిరెడ్డి, బాబురావు, యు బుజ్జి, సుబ్బారావు, ఆంజనేయులు, బాబురావు, యేసు, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## పేరేచర్లలో రైతు పత్తి పంట ధ్వంసం న్యాయం కోరుతున్న సీనియర్ రైతు

**మేడికొండూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పేరేచర్ల గ్రామానికి చెందిన పొత్తూరు షేక్ హసన్ (66) పండించిన పత్తి పంటను గుర్తుతెలియని వ్యక్తులు రాత్రి సమయంలో ధ్వంసం చేసిన ఘటన కలకలం రేపుతోంది. సర్వే నంబర్ 339-C లో సుమారు 0.75 ఎకరాల భూమిలో పత్తి పంట సాగు చేసిన షేక్ హసన్, పంట కోత దశలో ఉండగానే పంటను పూర్తిగా నాశనం చేశారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బాధిత రైతు షేక్ హసన్ మాట్లాడుతూ, “నేను సీనియర్ సిటిజన్‌ను, హార్ట్ పేషెంట్‌ను. వ్యవసాయం ఒక్కటే నా జీవనాధారం. రాత్రి సమయంలో ఎవరో వచ్చి నా పత్తి పంటను పూర్తిగా నాశనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల నాకు భారీ ఆర్థిక నష్టం జరిగింది” అని తెలిపారు. గ్రామంలో ఇప్పటికే భూ వివాదం కోర్టులో ఉన్న నేపథ్యంలో, పంటను ఉద్దేశపూర్వకంగా ధ్వంసం చేసి తనను భయపెట్టే ప్రయత్నం చేస్తున్నారని బాధిత రైతు ఆరోపిస్తున్నారు. రైతు భూమిలో అక్రమ ప్రవేశాలు జరుగుతున్నా, తనకు సరైన రక్షణ లేకపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై వెంటనే దర్యాప్తు చేసి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, అలాగే బాధిత రైతుకు నష్టపరిహారం అందించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## మిరప సాగు లో తగు జాగ్రత్తలు పాటించాలి

– ఉద్యాన శ్యాఖ అధికారి మాన్వి



**పొన్నూరు మేజర్ న్యూస్ :** చేబ్రోలు మండలం నారాకోడూరు గ్రామంలో ఉద్యాన శాఖ అధికారులు మిరపపైర్లను పరిశీలించరు. ఈ కార్యక్రమంలో పొన్నూరు ఉద్యాన శాఖ అధికారిని మాన్వి పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ మిరపను ఆశించే నల్ల తామర పురుగు నివారణ చర్యలకు రైతులకు సూచనలు చేశారు. నల్ల తామర పురుగు ఉధృతి అదుపులోనే ఉందని రైతులు సిఫారసు మేరకు పురుగుమందులు వాడుకొని దీన్ని అరికట్టవచ్చని తెలిపారు. రైతులు సామూహికంగా ఎకరానికి 40 నుంచి 50 జిగురట్టలు మొక్క ఎత్తుకు దగ్గరగా పెట్టుకుంటే దీని అరికట్టవచ్చని తెలిపారు. వాతావరణం చల్లగా ఉన్నప్పుడు బావేరియా బేసియానా, లీఖాని సీలియం లీఖాని అనే జీవ సిలింద్ర నాశనలను ఐదు గ్రాములు లీటర్ నీటికి జిగురుతో కలిపి పిచికారి చేయాలన్నారు. 5% వేప గింజల కషాయాన్ని కానీ వ్యాపనూనె 10,000 పిపిఎం ఒక మిల్లీలీటర్ గాని లేదా కానుగ నూనె రెండు మిల్లీమీటర్లు లీడర్ నీటికి జిగురుతో కలిపి సిఫారసు చేసిన ఇతర మందులతో కలిపి పిచికారి చేసుకోవచ్చన్నారు. ఎకరానికి బ్రో ఫ్లానిలైడ్ 300 గ్రాములు LSC34 మిల్లి లీటర్ లు ఫ్లూక్సా మెటామైడ్ పది ఈసీ 160 మిల్లీలీటర్లు లేదా ఐసోసైక్లోసిరం 240 మిల్లీలీటర్లు లేదా ఫిబ్రవరి లేదా ఫిబ్రవరి 80% wg 40 గ్రాములు ఫిబ్రవరి 5% ఎస్సీ 400 మిల్లీలీటర్లు లేదా స్పైరోటేట్రామెట్ 15.30%, 200 మిల్లీలీటర్లు లేదా తయో మెతామిత్తగ్జామ్ 25 డబ్ల్యుజి 80 గ్రాములు వంటి రసాయన పురుగుమందులు మార్చి మార్చి పిచికారి చేసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు, ఆర్ యస్ కె సిబ్బంది పాల్గొన్నారు.

## 30న జి.జి.హెచ్ ఎం.సి.హెచ్ బ్లాక్ ప్రారంభించనున్న సి.యం






**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి (జీ.జీ.హెచ్)లో గుంటూరు మెడికల్ కాలేజీ ఆలూమినీ ఆఫ్ నార్త్ అమెరికా (జింకానా) సౌభ్రాతృత్వంతో నిర్మించిన కానూరి – జింకానా మాతాశిశు సంరక్షణ భవనంను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 30వ తేదీన ప్రారంభించనున్నారు. 30వ తేదీ ఉదయం 11 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించుటకు అన్ని పనులు శరవేగంతో పూర్తి చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, పోలీస్ సూపరింటెండెంట్ వకుల్ జిందాల్ బుధవారం జి.జి.హెచ్ లో ఎం.సి.హెచ్ బ్లాక్ ను తనిఖీ చేశారు. బందోబస్తు, ట్రాఫిక్, పారిశుధ్యం తదితర అంశాలు పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు ఆయా విభాగాల్లో పూర్తి స్థాయి పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జి.జి.హెచ్ సూపరింటెండెంట్ డా.ఎస్.ఎస్.వి.రమణ, రెవిన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాస రావు, డి.ఎస్.పి అజీజ్, జింకానా ప్రతినిధులు బాబుల్ రెడ్డి, రామ కోటేశ్వర రావు, జిల్లా పౌర సరఫరాల అధికారి పి.కోమలి పద్మ, ఉప రవాణా కమిషనర్ సీతారాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా నది నీరు ఎలాంటి రసాయన వ్యర్ధాలతో కలుషితం కాలేదు

- గుర్రపు డెక్క,అధిక ఆర్గానిక్ వలనే నీరు పచ్చగా మారింది
- కాలుష్య నియంత్రణ మండలి రీజినల్ అధికారిణి నజీరా బేగం




**దాచేపల్లి మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం లోని తంగెడ గ్రామం వద్ద కృష్ణా నది లో ఎలాంటి రసాయన, వ్యర్థాలు కలవలేదని, రసాయనాలతో నది లోని నీరు కలుషితం కాలేదని కాలుష్య నియంత్రణ మండలి పల్నాడు జోనల్ రీజినల్ అధికారిణి నజీరా బేగం తెలిపారు.మంగళవారం తంగెడ వద్ద నది నీటిని పరిశీలించిన ఆమె మీడియాతో మాట్లాడారు. గత నెలలో మీడియాలో విషపూరిత రసాయన వ్యర్థాలు కృష్ణా నది లో కలిసి నది నీరు రంగ మారి కలుషితం అయ్యాయని వార్త వచ్చిందని, వెంటనే కాలుష్య నియంత్రణ మండలి స్పందించి నది లో నీటిని పరిశీలించి, నీటిని పరీక్షించేందుకు శాంపిల్స్ సేకరించి ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి అప్రూవ్డ్ ల్యాబ్ తో పాటు ఇపిటిఆర్ ల్యాబ్, హైదరాబాద్ కు పరీక్షల నిమిత్తం పంపించడం జరిగిందని, కృష్ణా నది నీటి లో ఎలాంటి రసాయన వ్యర్థాలు కలవలేదని, రసాయనాలతో నది నీరు కలుషితం కాలేదని ల్యాబ్ నివేదిక లో స్పష్టమైందని ఆమె తెలిపారు.నది లో నీరు రంగు మారటానికి కారణం నాచు, గుర్రపు డెక్క తో అధికంగా ఆర్గానిక్ ఉండటం వలనే నీరు రంగు మారినట్లు ల్యాబ్ నివేదిక లో పేర్కొనబడిందని తెలిపారు.నాచు, గుర్రపు డెక్క ఎక్కువగా ఇళ్ల లో వాడిన నీటి వలన వస్తుందని, కానీ తంగెడ గ్రామం లో ఇళ్ళ నుండి వచ్చే డ్రైనేజీ నీరు వచ్చే అవకాశం లేనందున, వాడపల్లి వద్ద మూసీ నది కృష్ణా నది లో కలుస్తుండటం వలన అక్కడ నుండి వచ్చే నీటి వలన నాచు, గుర్రపు డెక్క ఏర్పడి అవకాశం ఉందేమోనని, పొందుగల నుంచి తంగెడ మధ్యలో నది నీటిని పరీక్ష నిమిత్తం మళ్లీ ల్యాబ్ కు పంపించడం జరిగిందని నజీరా బేగం తెలిపారు.ప్రస్తుతం తంగెడ,పరిసర గ్రామాల ప్రజలు నది నీటిని ఫిల్టర్ చేసి తాగు అవసరాల కోసం వినియోగించు కోవచ్చన్నారు.నది నీరు ప్రస్తుతం ఎలాంటి కలుషితం కాలేదని స్పష్టం చేశారు. తదుపరి ల్యాబ్ నివేదిక వచ్చిన అనంతరం మీడియాకు వెల్లడిస్తామని నజీరా బేగం తెలిపారు.మీడియా సమావేశం లో తంగెడ గ్రామ కూటమి నాయకులు చింతపల్లి హాసన్ అహ్మద్, గ్రామ పెద్దలు ఉన్నారు.

## ఇంటింటికీ తాగునీరే లక్ష్యం ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ



**వినుకొండ మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీ పరిధిలో తాగునీటి ఎద్దడిని శాశ్వతంగా పరిష్కరించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో చేపట్టిన అమృత్ పథకం పనులను ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. త్రాగునీటి పథకానికి నీటి వనరులైన వెల్లటూరు ఎన్ఎస్పి డీప్ కట్, దొండపాడు చెరువు, పట్టణానికి త్రాగునీరు సరఫరా చేసే సింగర చెరువులను చీఫ్ విప్ జీవీ పరిశీలించారు. అమృత్ స్కీం ద్వారా వినుకొండ పట్టణంలో చేపట్టాల్సిన వాటర్ ట్యాంకులు, పైప్లైన్లు, అనుబంధ పనులను ప్రతిఘటన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇంటింటికి త్రాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, జలజీవన్ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో, అమృత్, UIDF పథకం ద్వారా పట్టణ ప్రాంతాల్లో ఇంటింటికి త్రాగునీరు అందించేందుకు పనులు జరుగుతున్నాయి అన్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి గడువులోగా ప్రాజెక్టును అందుబాటులోకి తీసుకురావాలని పబ్లిక్ హెల్త్, మున్సిపల్ ఇంజనీర్లు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## పొట్లూరులో వైసీపీని వీడి 70 కుటుంబాలు టిడిపిలో చేరిక



**వినుకొండ మేజర్ న్యూస్ :** శావల్యాపురం మండలం పొట్లూరు గ్రామం వైసీపీకి చెందిన 70 కుటుంబాలు బుధవారం టిడిపిలో చేరారు. టిడిపి గ్రామ కమిటీ నాయకుల ఆధ్వర్యంలో వైసీపీకి చెందిన చెరుకూరి శ్రీనివాసరావు, ఆదినారాయణ, ప్రసాద్, జగ్గయ్య, రామస్వామి, చంద్రమౌళి, వెంకటేశ్వర్లు, రోశయ్య, తమ్మిశెట్టి అంకారావు, బందారు అంజయ్య, పొట్లూరి వీరాంజి, పొట్లూరి రాముడు, పొట్లూరి సూరిబాబు, లతోపాటు 70 కుటుంబాలు ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు సమక్షంలో పార్టీలో చేరగా టిడిపి జెండాలు కప్పి ఆయన సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ జీవి మాట్లాడుతూ అందరూ సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు పాలనలో గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందన్నారు. గ్రామంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరు పాటుపడాలని సూచించారు. గ్రామ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని, కూటమి ప్రభుత్వంలో పంచాయతీని మరింత అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతో తామంతా టిడిపిలో చేరామన్నారు. కార్యక్రమంలో పొట్లూరు టిడిపి గ్రామ కమిటీ నాయకులతో పాటు మండల నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఇబ్బంది పడకుండా పనిచేయండి

### గురుకుల పాఠశాలను సందర్శించిన జిల్లా సమన్వయకర్త

**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రామకృష్ణాపురం లో ఉన్న బిఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను ఉమ్మడి గుంటూరు జిల్లా సమన్వయకర్త శ్రీదేవి బుధవారం సందర్శించారు. ఇటీవల బాలుర పాఠశాలలో ఎమ్మార్పీఎస్ బృందం పాఠశాలను సందర్శించి పారిశుద్ధ్యం, ఇతర లోపాలను మీడియా దృష్టి తీసుకువచ్చింది. ఈ నేపథ్యంలో సమన్వయకర్త పాఠశాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. మరుగుదొడ్లను, వంటగదిని డార్మెటరీలను పరిశీలించారు. విద్యార్థులను అడిగి ఫలాంశాలపై ఆరా తీశారు. విద్యార్థులు ఏ విషయంలోనూ ఇబ్బంది పడకుండా పనిచేయాలని ప్రిన్సిపాల్ కు సూచించామన్నారు. పాఠశాల పై వచ్చిన వార్త కథనాల నేపథ్యంలో సందర్శించి ప్రిన్సిపాల్, ఇతర ఉపాధ్యాయులతో మాట్లాడి నివేదికను ఉన్నతాధికారులు పంపిస్తున్నామని డిసిఓ తెలిపారు.

# ఫిబ్రవరి 7, 8 తేదీల్లో వైభవంగా కొండవీడు ఉత్సవాలు నిర్వహించాలి

**–జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా**

**– కొండవీడును అత్యున్నత పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు**





**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** చారిత్రక కొండవీడు కోట వారసత్వాన్ని చాటిచెప్పేలా ఫిబ్రవరి 7, 8 తేదీల్లో కొండవీడు ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించ నున్నట్లు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా మరియు చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు వెల్లడించారు. బుధవారం కొండవీడు ఉత్సవాల నిర్వహణపై కోట మీద అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా మాట్లాడుతూ పర్యాటకులను ఆకట్టుకునేలా బోటింగ్, కయాకింగ్, గుర్రపు స్వారీ, రాప్లింగ్, జిప్ లైనింగ్, రాక్ క్లైంబింగ్ వంటి సాహస క్రీడలతో పాటు హెలీ రైడ్, సాండ్ ఆర్ట్ షో, ఫ్లవర్ షో, లేజర్ షోలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. పిల్లల కోసం కొండ దిగువన ప్రత్యేకంగా ఎగ్జి బిషన్, రంగుల రాట్నం వంటివి అందుబాటులో ఉంటాయని తెలిపారు. పర్యాటకుల సౌకర్యా ర్థం కొండ దిగువనే పార్కింగ్ ఏర్పాటు చేశామని, కొండపైకి కేవలం 10 ఆర్టీసీ బస్సులను మాత్రమే అనుమతిస్తామని, అవస రమైతే బస్సుల సంఖ్య పెంచుతామన్నారు. రెండు రోజులు ఉదయం 10 నుండి సాయంత్రం 6 గంటల వరకు కొండపైన వేడుకలు కొనసాగుతాయన్నారు. సాయంత్రం 6 నుండి రాత్రి 10 గంటల వరకు కొండ దిగువన సాంస్కృతిక కార్యక్ర మాలు నిర్వ హిస్తామని, పాఠశాల విద్యార్థులకు వివిధ పోటీలు ఉంటాయని వివరించారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ ఈ ఉత్సవాలకు ప్రముఖులను ఆహ్వానిస్తు న్నామని, ప్రతిరోజూ ఇద్దరు మంత్రులు పాల్గొనేలా ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. కొత్తపాలెం గ్రామం గుండా వెళ్లాల్సిన అవసరం లేకుండా నేరుగా కోటకు చేరుకునేలా నూతన రోడ్డు నిర్మిస్తామని, రూ.220 కోట్ల వ్యయంతో చౌడవరం నుంచి 5 కిలోమీటర్ల టన్నెల్ రోడ్డు నిర్మాణానికి ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారని వెల్లడించారు. ఫిబ్రవరి 10 నుంచి పర్యాటకుల కోసం 20 టెంట్ హౌస్‌లను అందుబాటులోకి తెస్తామన్నారు.కొండవీడును డెస్టినేషన్ వెడ్డింగ్‌లకు వేదికగా మార్చేందుకు శాశ్వత రిసార్టులు నిర్మిస్తామని, సీఆర్డీఏ పరిధిలో అత్యున్నత పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కోటలోని లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం, శివాలయం, దర్గా నిర్మాణ పనులను పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారిణి కృష్ణప్రియ, ఆర్డీవో మధులత, అడిషనల్ ఎస్పీ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# మంగళగిరిలో గాయత్రి బ్యాంక్ బ్రాంచ్ శుభారంభం

**–తెలుగురాష్ట్రాల్లో విస్తరిస్తున్న గాయత్రి బ్యాంక్ సేవలు**

**–మంగళగిరి బ్రాంచ్‌ను ప్రారంభించిన టీటీడీ బోర్డు మెంబర్ తమ్మిశెట్టి జానకిదేవి**



**మంగళగిరి, మేజర్ న్యూస్:** నగరంలోని రాజీవ్ సెంటర్లో ది గాయత్రి కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ శాఖను బుధవారం తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకిదేవి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో టీటీడీ ధర్మకర్తల మండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకిదేవి మాట్లాడుతూ... గాయత్రి బ్యాంకు వినియోగదారులకు పారదర్శక సత్వర సేవలందించాలనే ఉద్దేశంతో కృషి చేస్తూ నేడు మల్టీ స్టేట్ బ్యాంకుగా రూ.3978.75 కోట్ల వ్యాపారాన్ని చేపట్టి 8,90,721 మంది వినియోగదారులతో తెలంగాణలోని కో ఆపరేటివ్ బ్యాంకుల్లో మొదటి స్థానానికి చేరుకుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య మాట్లాడుతూ, మంగళగిరి ప్రాంత ప్రజలు గాయత్రి కోఆపరేటివ్ బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని కోరారు. గాయత్రి బ్యాంక్ మంగళగిరిలో బ్రాంచి ఏర్పాటు చేయడం ద్వారా మంచి అభివృద్ధిని సాధించాలని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మెడికల్ సర్వీస్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, బ్యాంకులో మొబైల్ బ్యాంకింగ్, ఏఈపీఎస్, యూపీఐ, ఏటీఎం సర్వీసులు, ఆర్ టీజీఎస్ వంటి టెక్నాలజికల్ సేవలతోపాటు, నిరక్షరాస్యులకు సహాయకంగా ఉండేందుకు ప్రత్యేక హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేశారని అన్నారు. గాయత్రి బ్యాంక్ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 7గంటల వరకు బ్యాంకు సేవలు అందుబాటులో ఉండడం, ఖాతాదారులకు అవసరమైన ఫొటో జిరాక్సులను బ్యాంకుయందే ఉచితంగా అందించడం వంటి పలు సేవలు వినూత్నంగా ఉన్నాయని, వినియోగదారులు తప్పక ఆదరిస్తారనే నమ్మకం తనకు వుందని చిల్లపల్లి పేర్కొన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ షేక్ హసన్ బాషా మాట్లాడుతూ, మంగళగిరిలో ది గాయత్రీ కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ 73వ బ్రాంచ్ ప్రారంభోత్సవం చేయడం జరిగిందన్నారు. బ్యాంక్ అనేది ఒక పవిత్రమైనదని, కష్టపడి మనం దాచుకునే డబ్బుకు రక్షణ కల్పిస్తుందన్నారు. మంగళగిరి ప్రజలు ఈ విషయాన్ని అర్థంచేసుకుని బ్యాంకుకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. బ్యాంకు రీజినల్ హెడ్ కోటా శ్రీనివాసులు మాట్లాడుతూ, వినియోగదారులకు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఏడు గంటల వరకు బ్యాంకు సేవలు అందుబాటులో ఉంటాయని, కరెంట్ ఖాతా కేవలం రూ.1000/– బ్యాలెన్స్ తో వెంటనే ప్రారంభిస్తామని, మంగళగిరి ప్రజలు తమ బ్యాంకు సేవలను వినియోగించుకుని ఆదరించాలని కోరారు. గాయత్రి బ్యాంక్ 2000 సంవత్సరంలో జగిత్యాలలో ప్రారంభమైందని, అంచెలంచెలుగా ఎదుగుతూ నేడు మంగళగిరిలో 73వ బ్రాంచిగా ప్రారంభించడం ఎంతో సంతోషంగా వుందన్నారు. మార్చి 2026నాటికి 100 బ్రాంచ్ ల మార్కుకు చేరుకోవాలనే సంకల్పంతో ముందుకువెళుతోందని తెలిపారు.బ్రాంచి హెడ్ ఎం. సంతోష్ కుమార్ మాట్లాడుతూ, ఆధార్ నంబర్ ద్వారా నగదు బదిలీ పథకం కింద వచ్చు సబ్సిడీ బదలాయింపులను, బంగారు ఆభరణాలపై రుణాలను అందజేస్తామని, రైతులకు, వ్యాపారులకు ఆస్తి తనఖాపై ఋణసౌకర్యం కల్పిస్తామని తెలిపారు. అలాగే, సేవింగ్, కరెంట్ ఖాతాలను వెంటనే ప్రారంభిస్తామని, వినియోగదారులు బ్యాంకును ఆదరించి ప్రోత్సహించాలని కోరారు. రుణాలపై ఎటువంటి ప్రాసెసింగ్ చార్జీలు లేవని, డిపాజిట్లపై ఆకర్షణీయ వడ్డీరేట్లను అందిస్తున్నామని తెలియజేశారు. కార్యక్రమంలో కాకతీయ కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ డి.ఎల్.కాంతారావు, మంగళగిరి ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ సంకా బాలాజీగుప్తా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్స్ బోర్డు మెంబర్ షేక్ అక్రమ్, అమరావతి ఉమెన్స్ కోఆపరేటివ్ సొసైటీ సీఈవో శ్రీనివాస్, వీటీజేఎం, ఐవీటీఆర్ డిగ్రీ కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ దామర్ల వెంకట నరసింహం, బ్యాంక్ పాలకవర్గసభ్యులు. పురప్రముఖులు, సహకార అధికారులు పాల్గొన్నారు.

## పిన్నెల్లి గ్రామానికి ఎస్సీ కమీటీ నిజనిర్ధారణ నిర్ధారణ కమిటీ



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్:** పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా నందు ఎస్సీ కమిషన్ కు చెందిన ఐదుగురు సభ్యులు విలేకరుల సమావేశం బుధవారం నాడు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం మాచవరం మండలం పిన్నెల్లి గ్రామానికి ఎస్సీ కమిషన్ కు చెందిన ఐదుగురు సభ్యుల బృందం రావటం జరిగిందని తెలిపారు. పిన్నెల్లి గ్రామంలో ఏమి జరిగిందో నిజనిర్ధారణ కమిటీగా వివరాలు సేకరించటం జరిగింది. ఈ వివరాలను ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్ కు నిజ నిర్ధారణ బృందం సేకరించిన వివరాలను తెలియపరచడం జరుగుతుందన్నారు. ఎస్సీ కమిషన్ తరఫున బాధిత కుటుంబాలకు ఎస్సీ కమిషన్ అండగా ఉంటుందని, ప్రభుత్వం తరఫున ఎస్సీ కమిషన్ న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తుందన్నారు. వాస్తవాలు తెలుసుకోవడానికి మాత్రమే నిజ నిర్ధారణ బృందం పిన్నెల్లి రావటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీతారామ్ రావడ, గౌరవ సభ్యుడు,డాక్టర్ బాబు శ్రీపతి, గౌరవ సభ్యుడు,భిక్షం మేకల, గౌరవ సభ్యుడు,పాకనాటి గౌతమ్ రాజ్, గౌరవ సభ్యుడు,రామాంజినమ్మ, గౌరవ సభ్యులు, గ్రామానికి చెందిన ఎస్సీ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

# ప్రముఖ నాటక రచయిత టీ.తాతారావు యాదవ్‌కి సన్మానం



**గుంటూరు మేజర్ న్యూస్:** చోడవరం నియోజకవర్గం బిన్నవోలు గ్రామంలో సింహ నాటకాన్ని ప్రదర్శించడం జరిగింది. ఈ నాటకానికి ముఖ్యఅతిథిగా యంగ్ డైనమిక్ రైటర్ టీ తాతారావు యాదవ్ వచ్చారు సాంఘిక నాటక రంగంలో ఎక్కువ నాటకాలు రాసి రచనా రంగంలో ప్రభంజనం సృష్టిస్తున్న టీ తాతారావు యాదవ్ ని భిన్నవోలు గ్రామ నాటక సమాజవాలు ఘనంగా సన్మానించడం జరిగింది ఈ నాటకానికి కోడి రాజు డైరెక్టర్ మా రచయిత శ్రీ తాతారావు యాదవ్ గుంటూరు జిల్లా నుండి మా గ్రామానికి రావటం మాకెంతో సంతోషం ఆనందాన్నిచ్చిందని నాటక సమాజం వారు కొనియాడటం జరిగింది. భవిష్యత్తులో ఇంకా మంచి మంచి నాటకాలు రాసి మా నాటక సమాజాలకు అందించాలని కళాకారులను కళాభిమానులకు కళా పోషకలను ప్రోత్సహిస్తున్న టీ తాతారావు యాదవ్ గారికి మా అభినందనలు తెలియజేయడం జరిగిందని చెప్పారు టీ తాతారావు యాదవ్ కలం నుండి టైగర్ సింహ లెజెండ్ సింహ రౌడి బుల్లెట్ రౌడీ సింహాలు కత్తిలాంటి కుర్రోళ్ళు కాటమరాయుడు నువ్వే కావాలి చిరుత పులి చత్రపతి జగత్ కంత్రిలు టైగర్ దేగ బద్రీనాథ్ న్యూ సర్దార్ టైగర్ బుల్లెట్ అక్కుండగర్జన రౌడీ ధర్భర్ నువ్వొస్తావని అమర ప్రేమ కార్తీకదీపం 60 సాంఘిక నాటకాలు రచించడం జరిగింది పెద్దకాకాని మండలం గుంటూరు జిల్లా ఉప్పలపాడు గ్రామంలో నివసిస్తున్న టీ తాతారావు యాదవ్ శ్రీకాకుళం నుండి నెల్లూరు వరకు అన్ని జిల్లాల్లో తాతారావు యాదవ్ రాసిన సాంఘిక నాటకాలే ఆడటం జరిగింది వందల స్టేజీల మీద సన్మానాలు చేయించు కోవడం జరిగిందిజాతీయ కళాకారుల సంక్షేమ సేవా సంఘం బహుకళలకు రాష్ట్ర ఇన్చార్జిగా వర్కింగ్ ప్రెసిడెంట్గా ఎన్నికైన సందర్భంగా టీ తాతారావు యాదవ్ ఘనంగా సన్మానించడం జరిగింది.

## వాగ్దేవి జూనియర్ కళాశాలలో ఘనంగా 14వ వార్షికోత్సవ వేడుకలు



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** వాగ్దేవి జూనియర్ కళాశాల 14వ వార్షికోత్సవ వేడుకలను కళాశాల ప్రిన్సిపాల్ ఓగూరి నాగేశ్వరరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర అసెంబ్లీ చీఫ్ విప్ జి.వి. ఆంజనేయులు నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మరియు విజ్ఞాన్ గ్రూప్ విద్యా సంస్థల ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య పాల్గొన్నారు. జి.వి. ఆంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులకు సమాజం పట్ల పూర్తి అవగాహన కలిగి ఈర్ష్య, ద్వేషాలకు దూరంగా ఉండాలని, ఓర్పు, సహనంతో ఏదైనా సాధించవచ్చు అని, ఎంతటి కష్టం వచ్చిన వెనుకంజ వేయరాదని చెప్పారు. నరసరావు పేట శాసన సభ్యులు డాక్టర్ అరవిందబాబు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం అందించే వివిధ విద్యా పథకాలను వినియోగించుకుంటూ దేశ, విదేశాలలో రాణించి మన దేశానికి సేవ చేయాలని, విద్యతో పాటు గేమ్స్ కూడా ఉంటే శారీరక, మానసిక ధృఢత్వం ఉంటుందని అన్నారు. మరోక అతిధి అయిన విజ్ఞాన్ విద్యా సంస్థల అధినేత లావు రత్తయ్య మాట్లాడుతూ వాగ్దేవి జూనియర్ కళాశాల పల్నాడు ప్రాంత విద్యార్థిని, విద్యార్థులకు మంచి వరమని, అతి తక్కువ ఖర్చుతో కార్పోరేట్ కాలేజిలకు ధీటుగా ఇంటర్, ఎంసెట్ మరియు జాతీయ పరీక్షలలో పోటీ పడటం, అంతే కాకుండా ఎక్కడా లేని విధంగా స్పోర్ట్స్ నేషనల్ స్థాయి మరియు జాతీయ స్థాయి గుర్తింపును వాగ్దేవి పొందడం చాలా గొప్ప విషయమని



తెలిపారు. విద్యార్థిని, విద్యార్థులకు 14వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు. గత సంవత్సరాలలో అత్యధిక మార్కులుసాధించిన, జాతీయ మరియు రాష్ట్ర స్థాయి క్రీడలలో ప్రతిభను కనబరచిన విద్యార్థి ని, విద్యార్థులను అభినందించి వారికి మెమెం టోలతో బహుకరించారు. విద్యార్థిని, విద్యార్థు లతో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కాట్ల రామ కోటేశ్వరరావు, సెక్రటరి అండ్ కరస్పాం డెంట్ రాయల శ్రీనివాసరావు డైరెక్టర్స్ కపిల వాయి రాజేంద్ర ప్రసాద్, పాశం కృష్ణారావు, పి.వి.అచ్యుతరావు మరియు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.